క్రింది వారిలో గోరఖ్‌పూర్ నుండి 1857 తిరుగుబాటుకు ఎవరు నాయకత్వం వహించారు?

A. జైదయాల్ సింగ్

B. హర్దయాల్ సింగ్

C. ఫిరోజ్ షా

D. ముహమ్మద్ హసన్ ✓

Q82 General Awareness

ఆగస్టు 2024లో సస్టైనబుల్ అగ్రి-ఫుడ్ సిస్టమ్స్(సుస్థిర వ్యవసాయ ఆహార వ్యవస్థలు)ను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చెయ్యబడిన వ్యవసాయ ఆర్థికవేత్తల 32^{వ} అంతర్జాతీయ సదస్సు ఎక్కడ జరిగింది?

A. ఢాకా

B. న్యూఢిల్లీ ✓

C. పారిస్

D. న్యూయార్క్

Q83 General Awareness

ప్రతి సంవత్సరం, మానవాభివృద్ధి సూచిక _____ చే విడుదల చేయబడుతుంది.

A. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ✓

B. ప్రపంచ ఆరోగ్య సంస్థ

C. అంతర్జాతీయ ద్రవ్య నిధి

D. యునిసెఫ్

Q84 General Awareness

అధికరణం 356 అనేది భారత రాజ్యాంగంలోని క్రింది ఏ నిబంధనలతో వ్యవహరిస్తుంది?

A. రాష్ట్రపతి పాలన ✓

B. తాత్కాలిక నిబంధనలు

C. అధికారిక భాషలు

D. జాతీయ అత్యవసర పరిస్థితి

Q85 General Awareness

భారతదేశ పశ్చిమ తీర మైదానాలు ఇక్కడి నుండి విస్తరించి ఉన్నాయి:

A. పశ్చిమ బెంగాల్ నుండి తమిళనాడు

B. 2. ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్

C. రాజస్థాన్ నుండి కేరళ

D. 4. గుజరాత్ నుండి కన్యాకుమారి ✓

Q86 General Awareness

రాజ్యాంగ అసెంబ్లీ(పరిషత్తు) దాని బలాన్ని ప్రధానంగా దీని నుండి పొందిందని నెహ్రూ నొక్కివక్కాణించారు:

A. పాశ్చాత్య విప్లవాల ఆలోచనలు

B. భారత ప్రజల సంకల్పం ✓

C. వలసరాజ్యాల రాజ్యాంగ సంస్కరణలు

D. బ్రిటిష్ చట్టాలు మరియు పరిపాలన

Q87 General Awareness

ఏప్రిల్ 2024 లో విడుదలైన 'హెవెన్లీ ఐలాండ్స్ ఆఫ్ గోవా' అనే పుస్తకాన్ని రచించిన గోవా గవర్నర్ ఎవరు?

A. మృదుల సిన్హా

B. భగత్ సింగ్ కోష్యారి

C. సత్య పాల్ మాలిక్

D. PS శ్రీధరన్ ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q88 General Awareness

క్రింది పరిమాణాలలో దేనిని 'క్వింటాల్' యూనిట్‌ని ఉపయోగించి కొలుస్తారు?

A. ఉష్ణోగ్రత

B. బరువు ✓

C. పొడవు

D. ఘనపరిమాణము

Q89 General Awareness

1991 సంస్కరణల తర్వాత వ్యవసాయంలో కనీస మద్దతు ధర ఎలాంటి పాత్ర పోషించింది?

A. ధరల హెచ్చుతగ్గుల నుండి రైతులను రక్షించడం కొనసాగించింది. ✓

B. ఇది అంతర్జాతీయ ధరల విధానాలచే భర్తీ చేయబడింది.

C. ఇది పూర్తిగా రద్దు చేయబడింది.

D. ఇది పారిశ్రామిక పంటలకు మాత్రమే విస్తరించబడింది.

Q90 General Awareness

1999 పార్లమెంటరీ ఎన్నికలలో, _____ సంకీర్ణ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది, దీనిలో బిజెపి సంకీర్ణంలో అతిపెద్ద పార్టీగా నిలిచింది.

A. పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అలయన్స్

B. బిజూ జనతాదళ్ అలయన్స్

C. 3. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ✓

D. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్

Q91 General Awareness

క్రింది వాటిలో 1976కి ముందు రాజ్యాంగంలో ప్రస్తావించబడనివి ఏవి?

A. పీఠిక

B. ప్రాథమిక విధులు ✓

C. ప్రాథమిక హక్కులు

D. రాష్ట్ర విధాన ఆదేశిక సూత్రాలు

Q92 General Awareness

1857 మొదటి స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరైన రాణి లక్ష్మీబాయి జన్మస్థలం ఏది?

A. అలహాబాద్

B. ఢిల్లీ

C. ఝాన్సీ

D. వారణాసి ✓

Q93 General Awareness

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (UNGA 79) యొక్క 79వ సదస్సు 10 సెప్టెంబర్ 2024న ఎక్కడ ప్రారంభమైంది?

A. న్యూయార్క్ ✓

B. శాన్ డియాగో

C. లాస్ ఏంజిల్స్

D. చికాగో

Q94 General Awareness

18 అక్టోబర్ 2024న జరిగిన CII స్పోర్ట్స్ బిజినెస్ అవార్డ్స్‌లో 'ఉత్తమ స్పోర్ట్స్ లీగ్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఏ స్పోర్ట్స్ లీగ్‌కి లభించింది?

A. ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్

B. ప్రో కబడ్డీ లీగ్ ✓

C. ఇండియన్ ప్రీమియర్ లీగ్

D. హాకీ ఇండియా లీగ్

Q95 General Awareness

అక్టోబర్ 2024లో విస్తృత శ్రేణి ఫారిన్ ఎక్స్ఛేంజ్ సర్వీసెస్(విదేశీ మారకపు సేవలు)ను అందించడానికి RBI నుండి ఆమోదాన్ని మరియు అధీకృత డీలర్ కేటగిరీ 1 లైసెన్సుని పొందిన బ్యాంకు ఏది?

A. సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు

B. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు

C. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ✓

D. Au స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు

Q96 General Awareness

శీతాకాలంలో భారతదేశపు ఉత్తర భాగంలో పశ్చిమ తుఫాను అవాంతరాల రాకకు క్రింది ఏ జెట్ ప్రవాహాలు కారణమవుతాయి?

A. వెస్టర్లీ(పశ్చిమ) జెట్ ప్రవాహాలు ✓

B. ఆఫ్రికన్ ఈస్టర్లీ జెట్

C. పోలార్-నైట్ జెట్ ప్రవాహాలు

D. ఈస్టర్లీ(తూర్పు) జెట్ ప్రవాహాలు

Q97 General Awareness

భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌ను _____ సంవత్సరంలో ప్రారంభించింది.

A. 2009

B. 2011 ✓

C. 2014

D. 2016

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q98 General Awareness

స్లాష్ అండ్ బర్న్(కాల్చి మరియు నరికివేయు) వ్యవసాయం మరియు దాని సంబంధిత రాష్ట్రానికి సంబంధించిన ఏ జత సరిగ్గా జతపర్చబడింది?

- A. పెండ - ఆంధ్ర ప్రదేశ్ ✓
- B. కుమారి – అస్సాం
- C. పామ్లో - రాజస్థాన్
- D. బ్రింగా– - తమిళనాడు

Q99 General Awareness

FY25 Q2 లో యాక్సిస్ బ్యాంకు నిర్వహణ లాభం(ఆపరేటింగ్ ప్రాఫిట్) ప్రతీ సంవత్సరం (YoY) ప్రాతిపాదికన ఎంత శాతం పెరిగింది?

- A. 22%
- B. 26%
- C. 24%
- D. 18% ✓

Q100 General Awareness

ఏ ప్రధానమంత్రి 'ఇన్నర్ క్యాబినెట్(అంతర్గత క్యాబినెట్)' వారి కాలంలో శక్తివంతమైనదిగా పరిగణించబడింది?

- A. నరేంద్ర మోదీ
- B. ఇందిరా గాంధీ ✓
- C. అటల్ బిహారీ వాజ్‌పేయి
- D. జవహర్ లాల్ నెహ్రూ

Q101 General Awareness

భారతీయ సంగీత విద్వాంసుడు పండిట్ విశ్వ మోహన్ భట్ 1952లో కింది ఏ ప్రదేశంలో జన్మించారు?

- A. జోధ్‌పూర్
- B. జైపూర్ ✓
- C. భోపాల్
- D. అమృత్‌సర్

Q102 General Awareness

అక్బర్ కాలంలో రెవెన్యూ మంత్రి ఎవరు?

- A. అబుల్ ఫజల్
- B. రాజా మాన్ సింగ్
- C. బీర్బల్
- D. రాజా తోడర్ మల్ ✓

Q103 General Awareness

కింది వాటిలో శాసన మండలిలో భారతీయ ప్రాతినిధ్యాన్ని ప్రవేశపెట్టిన చట్టం ఏది?

- A. 1853 చార్టర్ చట్టం
- B. ఇండియన్ కౌన్సిల్స్ చట్టం 1892
- C. ఇండియన్ కౌన్సిల్స్ చట్టం 1861 ✓
- D. 1813 చార్టర్ చట్టం

Q104 General Awareness

సెప్టెంబర్ 2024లో, ఒక ప్రీమియం బిజినెస్ క్రెడిట్ కార్డ్ అయిన MyBizని ప్రారంభించేందుకు యాక్సిస్ బ్యాంక్ మరియు _____ కలసి పని చేశాయి.

- A. మాస్టర్ కార్డ్(Mastercard) ✓
- B. పేపల్(PayPal)
- C. వీసా(Visa)
- D. అమెరికన్ ఎక్స్‌ప్రెస్(American Express)

Q105 General Awareness

క్రింది ఏ వంటగది పదార్థంలో టార్టారిక్ ఆమ్లం సహజంగా ఉంటుంది?

- A. నిమ్మ రసం
- B. బేకింగ్ సోడా
- C. చింతపండు ✓
- D. వెనిగర్

Q106 General Awareness

భారతీయ భాషలలో జనరేటివ్ AI ని అందుబాటులోకి తీసుకురావడానికి, 30 సెప్టెంబర్, 2024న NM-ICPS ఆధ్వర్యంలో భారతదేశం యొక్క 'భారత్‌జెన్(BharatGen)' కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఏ IIT సహకారాన్ని అందించింది?

- A. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) బాంబే ✓
- B. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) మద్రాస్
- C. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) భువనేశ్వర్
- D. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) ఖరగ్‌పూర్

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q107 General Awareness

క్రింది పదార్థాలలో సజాతీయ(హోమోజీనియస్) మిశ్రమాన్ని ఏవి ఏర్పరుస్తాయి?

A. బెంజీన్ మరియు నీరు

B. మట్టి మరియు నీరు

C. కార్బన్ డయాక్సైడ్ మరియు నీరు ✓

D. ఇసుక మరియు సాధారణ ఉప్పు

Q108 General Awareness

కుటుంబ న్యాయస్థానాల చట్టం, 1984 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఒక నగరం లేదా పట్టణంలో ఎంత జనాభా పరిమాణానికి ఒక కుటుంబ న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయడం తప్పనిసరి?

A. 5,00,000

B. 3 మిలియన్లు

C. 2 మిలియన్లు

D. 1 మిలియన్ ✓

Q109 General Awareness

భారత ప్రభుత్వం యొక్క భారత్‌మాల పరియోజన పథకం దాదాపు _____ km పొడవున ఆర్థిక కారిడార్‌లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

A. 18,000

B. 14,000

C. 26,000 ✓

D. 36,000

Q110 General Awareness

8 సెప్టెంబర్ 2024న ఏ థీమ్‌తో యునెస్కో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించింది?

A. అక్షరాస్యత మరియు బహుభాషావాదం

B. అక్షరాస్యత అభ్యాస స్థలాలను పరివర్తింపజేయడం(Transforming Literacy Learning Spaces)

C. మానవ-కేంద్రీకృత పునరుద్ధరణ కోసం అక్షరాస్యత: డిజిటల్ విభజనను తగ్గించడం(Literacy for a human-centered recovery: Narrowing the digital divide)

D. బహుభాషా విద్యను ప్రోత్సహించడం: పరస్పర అవగాహన మరియు శాంతి కోసం అక్షరాస్యత(Promoting Multilingual Education: Literacy for Mutual Understanding and Peace) ✓

Q111 General Awareness

స్నెల్ నియమం ఏ కాంతి దృగ్విషయంతో సంబంధం కలిగి ఉంది?

A. వివర్తనము

B. వక్రీభవనం ✓

C. విక్షేపణం

D. పరావర్తనం

Q112 General Awareness

సెప్టెంబర్ 2024లో, భారతదేశం ఒడిశాలోని ఏ ప్రదేశం నుండి మధ్యంతర పరిధి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-4ను విజయవంతంగా ప్రయోగించింది?

A. చాందీపూర్ ✓

B. కటక్

C. పూరి

D. భువనేశ్వర్

Q113 General Awareness

మిజో సామాజిక మరియు మతపరమైన జీవితంలో చాలా ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించిన 'ఖువాంగ్(Khuang)' అనునది మిజోరాంకి చెందిన ఏ రకమైన దేశీయ వాయిద్యం?

A. గిటార్

B. గాంగ్

C. వేణువు

D. డ్రమ్ ✓

Q114 General Awareness

వాయువు పీడనం స్థిర ఘనపరిమాణం వద్ద రెండు రెట్లు పెరిగితే, వాయువు చేసిన పని _____ అవుతుంది.

A. శూన్యం ✓

B. నాలుగింతలు

C. రెండింతలు

D. మూడింతలు

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q115 General Awareness

2024 Q3 లో అంచనాలను తారుమారు చేస్తూ ఐసిఐసిఐ బ్యాంకు దాని నికర లాభంలో 24% వృద్ధిని రిపోర్ట్ చేసింది. ఈ కాలంలో నికర వడ్డీ మార్జిన్ (NIM) ఎంత?

A. 4.63%

B. 4.73%

C. 4.43% ✓

D. 4.23%

Q116 General Awareness

సెప్టెంబర్ 2024లో నియంత్రణ నిబంధనలకు (రెగ్యులేటరీ నాన్-కాంప్లియన్స్) అనుగుణంగా లేని కారణంగా భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) ఏ రెండు బ్యాంకులకు జరిమానా విధించింది?

A. HDFC మరియు యాక్సిస్ బ్యాంక్ ✓

B. ఇండస్ఇండ్ మరియు కోటక్ మహీంద్రా బ్యాంక్

C. ICICI మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా

D. SBI మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్

Q117 General Awareness

సామాజిక కార్యకర్త మరియు సంస్కర్త అయిన రమాబాయి రానడే 1909లో పూణేలో _____ ను ప్రారంభించినందుకుగాను చిరస్మరణీయులుగా నిలిచారు.

A. అభినందన్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ

B. మహిళా సంక్షేమం కోసం సేవా సదన్ ✓

C. బాలల సంక్షేమం కోసం ఇండియన్ కౌన్సిల్

D. వితంతువుల సంక్షేమ సంఘం

Q118 General Awareness

2011 జనగణన ప్రకారం, భారతదేశంలో పురుషుల అక్షరాస్యత రేటు ఎంత?

A. 82.14% ✓

B. 75.14%

C. 78.14%

D. 84.14%

Q119 General Awareness

హరిత విప్లవం యొక్క ప్రతికూల ప్రభావాలలో ఒకటి ఏది?

A. సాంప్రదాయ విత్తనాలపై ఆధారపడటం ఎక్కువవడం

B. రసాయనిక ఎరువులు(ఫెర్టిలైజర్లు) అధికంగా ఉపయోగించడం వల్ల మృత్తికా క్షీణత ✓

C. సేంద్రీయ వ్యవసాయం పెరుగుదల

D. ప్రధాన పంటలలో దిగుబడి తగ్గడం

Q120 General Awareness

భారతదేశ ప్రధాన భూభాగంలోని దక్షిణాగ్ర పాయింట్(బిందువు)ని నేడు ఏమని పిలుస్తున్నారు?

A. ఇందిరా పాయింట్

B. నికోబార్ దీవులు

C. కన్యాకుమారి

D. కేప్ కొమోరిన్ ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Arithmetic

35 Questions • Answer Key

Q1 Arithmetic

ఒక నగరంలో 10,000 మంది జనాభా ఉండగా, ఆ జనాభా సంవత్సరానికి 10% చొప్పున పెరిగినచో, 3 సంవత్సరాల్లో ఆ జనాభా ఎంత అవుతుంది?

A. 3,310
B. 13,000
C. 1,331
D. 13,310 ✓

Q2 Arithmetic

ఒక క్యూబాయిడ్(దీర్ఘఘనం) చుట్టుకొలత 96 m, దీని పొడవు 12 m మరియు ఎత్తు 7 m అయితే, క్యూబాయిడ్(దీర్ఘఘనం) ఘనపరిమాణం ఎంత?

A. 1. 415 m^3
B. 2. 420 m^3 ✓
C. 3. 430 m^3
D. 4. 440 m^3

Q3 Arithmetic

ఖాళీ స్టోరేజీ ట్యాంకులో 58 లీటర్ల పెట్రోల్ పోసిన తర్వాత కూడా అది 10% ఖాళీగా ఉంది. స్టోరేజీ ట్యాంకును పూర్తిగా నింపడానికి ఎంత పెట్రోల్ (లీటర్లలో, రెండు దశాంశ స్థానాలకు సవరించండి) పోయాలి?

A. 59
B. 63.44
C. 65.44
D. 64.44 ✓

Q4 Arithmetic

ఐదు సంఖ్యల మొత్తం 655. మొదటి రెండు సంఖ్యల సగటు 75 మరియు మూడవ సంఖ్య 121 అయినచో, మిగిలిన రెండు సంఖ్యల సగటును కనుగొనండి?

A. 196
B. 192 ✓
C. 193
D. 197

Q5 Arithmetic

వ్యాసం 24 cm కి సమానమైన ఒక గోళం యొక్క ఉపరితల వైశాల్యాన్ని కనుగొనండి.

A. 1. 576π cm^2 ✓
B. 2. 1161π cm^2
C. 3. 839π cm^2
D. 4. 841π cm^2

Q6 Arithmetic

84, 126 మరియు 210 ల క.సా.గు. ని కనుగొనండి.

A. 1260 ✓
B. 630
C. 210
D. 420

Q7 Arithmetic

ఒక వ్యక్తి 11 గంటల్లో ఒక ప్రయాణాన్ని పూర్తి చేయగలడు. ప్రయాణంలో మొదటి మూడింట ఒక వంతు దూరాన్ని అతను 36km/h వేగంతో, మిగిలిన దూరాన్ని 60 km/h వేగంతో ప్రయాణించినచో, అతని ప్రయాణం మొత్తం దూరం ఎంత(km లలో)?

A. 535 km
B. 540 km ✓
C. 539 km
D. 534 km

Q8 Arithmetic

ఒక పైపు ఒక ట్యాంకును 9 గంటల్లో నింపగలదు. మరో పైపు నిండియున్న ట్యాంకును 36 గంటల్లో ఖాళీ చేయగలదు. రెండు పైపులనూ ఒకేసారి తెరిస్తే, ట్యాంకు మూడింట రెండు వంతులు నిండడానికి పట్టే సమయం (గంటల్లో):

A. 16
B. 24
C. 32
D. 8 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q9 Arithmetic

ఒక ఉబర్ ఆటో 59 గంటల్లో 649 km దూరం ప్రయాణించినచో, km/hలో దాని వేగం ఎంత?

A. 12

B. 11 ✓

C. 20

D. 16

Q10 Arithmetic

విలువ కట్టండి: 41 - [21 - {11 - (15 - 5 ÷ 2 × 2)}]

A. 16

B. 18

C. 21 ✓

D. 23

Q11 Arithmetic

ఒక రిటైలర్ ఒక ఎలక్ట్రానిక్ వస్తువును ₹175 కి కొనుగోలు చేస్తాడు. అతని ఓవర్‌హెడ్ ఎక్స్‌పెన్సెస్(నియతకాలిక వ్యయాలు) ₹15. అతడు ఎలక్ట్రానిక్ వస్తువును ₹380 కి అమ్మి x% లాభం పొందినచో, x విలువ:

A. 100 ✓

B. 120

C. 90

D. 80

Q12 Arithmetic

999 చే నిశ్శేషంగా భాగించబడే అతిపెద్ద 5-అంకెల సంఖ్య ఏది?

A. 99,990

B. 99,909

C. 99,090

D. 99,900 ✓

Q13 Arithmetic

ఒక కుటుంబంలోని 10 మంది సభ్యుల సగటు వయస్సు 34 సంవత్సరాలు. అతి పిన్న వయస్కుడికి 7 సంవత్సరాలు ఉన్నట్లయితే, అతి పిన్న వయస్కుడు జన్మించడానికి ముందు కుటుంబ సభ్యుల సగటు వయస్సు (సంవత్సరాల్లో) ఎంత?

A. 32

B. 31

C. 28

D. 30 ✓

Q14 Arithmetic

ఒక సంఖ్యను 40% పెంచినప్పుడు, 3570 అయినచో, ఆ సంఖ్య:

A. 2550 ✓

B. 7650

C. 1275

D. 5100

Q15 Arithmetic

4 ,31, 92 మరియు y లు అనుపాతంలో ఉంటే, y విలువ:

A. 713 ✓

B. 722

C. 715

D. 718

Q16 Arithmetic

ఒక వ్యాపారి ఒక గాడ్జెట్‌ను ₹2,000 కి కొని 25% లాభంతో అమ్ముతాడు. తరువాత అతను రెండవ గాడ్జెట్‌ను ₹2,400 కి కొని దానిని 10% నష్టంతో అమ్మినచో, రెండు లావాదేవీల నుండి పొందిన మొత్తం లాభం లేదా నష్టం (₹ లో) ఎంత?

A. నష్టం, 260

B. లాభం, 180

C. నష్టం, 200

D. లాభం, 260 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q17 Arithmetic

మొదటి 134 సరి సంఖ్యల సగటు

- A. 135 ✓
- B. 136
- C. 134.5
- D. 135.5

Q18 Arithmetic

A మరియు B ల మధ్య దూరం 1409 km. A నుండి, విశాల్ B దగ్గరకి 71 km/h వేగంతో వెళ్ళి తిరిగి A దగ్గరకి 39 km/h వేగంతో వచ్చినచో, విశాల్ సగటు వేగాన్ని కనుగొనండి.(రెండు దశాంశ స్థానాలకి సవరించండి)

- A. 50.35 km/h ✓
- B. 50.73 km/h
- C. 44.05 km/h
- D. 40.32 km/h

Q19 Arithmetic

10 సంఖ్యల మొత్తం 408. వాటి సగటును కనుగొనండి.

- A. 38.8
- B. 40.8 ✓
- C. 39.8
- D. 41.8

Q20 Arithmetic

ఒక దీర్ఘచతురస్రాకార తోట వెడల్పు దాని పొడవులో మూడింట రెండు వంతులు మరియు దాని వైశాల్యం 486 m^2 అయినచో, దాని చుట్టుకొలతను కనుగొనండి.

- A. 65 m
- B. 80 m
- C. 75 m
- D. 90 m ✓

Q21 Arithmetic

718, 1085 మరియు 1179 లను భాగించి వరుసగా 5, 4 మరియు 6 లను శేషాలుగా ఇచ్చే గరిష్ట సంఖ్య ఏది?

- A. 23 ✓
- B. 17
- C. 19
- D. 25

Q22 Arithmetic

ఒక దుకాణదారుడు మొబైల్ ఫోన్ ప్రకటిత ధర(మార్క్డ్ ప్రైస్)పై 25% తగ్గింపును అందిస్తాడు. తగ్గింపు ఇచ్చినప్పటికీ దుకాణదారుడు 10% లాభాన్ని పొందుతాడు. మొబైల్ ఫోన్ కొనుగోలుధర ₹12,000 అయితే, మొబైల్ ఫోన్ ప్రకటిత ధర ఎంత?

- A. ₹20,000
- B. ₹18,600
- C. ₹18,000
- D. ₹17,600 ✓

Q23 Arithmetic

ఐదు సంఖ్యల మొత్తం 655. మొదటి రెండు సంఖ్యల సగటు 78 మరియు మూడవ సంఖ్య 117 అయినచో, మిగిలిన రెండు సంఖ్యల సగటును కనుగొనండి?

- A. 192
- B. 196
- C. 191 ✓
- D. 195

Q24 Arithmetic

ఒక రిఫ్రిజిరేటర్ ప్రకటిత ధర(మార్క్డ్ ప్రైస్) ₹47,500. ఆఫ్ సీజన్లో దానిని ₹41,800 కి అమ్మినచో, డిస్కౌంట్ శాతాన్ని కనుగొనండి.

- A. 12% ✓
- B. 11%
- C. 9%
- D. 10.5%

Q25 Arithmetic

కొంత మొత్తాన్ని సంవత్సరానికి 10% బారువడ్డీతో పెట్టుబడి పెట్టినప్పుడు, 2 సంవత్సరాల తరువాత ₹2640 అయినచో, 2 సంవత్సరాలలో అదే వడ్డీ రేటుతో అదే మొత్తంపై బారు వడ్డీ (₹ లో) ఎంత?

- A. 440 ✓
- B. 220
- C. 1760
- D. 880

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q26 Arithmetic

లలిత్ మరియు మనోజ్ వరుసగా ₹10,000 మరియు ₹18,000 భాగస్వామ్యాలతో పెట్టుబడి పెట్టి వ్యాపారాన్ని ప్రారంభించారు. ఎనిమిది నెలల తర్వాత, నితిన్ ₹24,000 పెట్టుబడి పెట్టి వారితో చేరాడు. వ్యాపారం ప్రారంభించిన 2 సంవత్సరాల చివరిలో పొందిన మొత్తం లాభం ₹22,000లో నితిన్ మరియు మనోజ్ ల మొత్తం వాటా ఎంత?

A. ₹14,000

B. ₹19,000

C. ₹17,000 ✓

D. ₹12,000

Q27 Arithmetic

రమేశ్ తన పర్యటనను ప్రారంభించినప్పుడు అతని సామాను బ్యాగ్ ప్రారంభంలో 15 kgల బరువును కలిగి ఉంది. అతని నిష్క్రమణ సమయానికి, అతని బ్యాగ్ బరువు 18 kgలకు పెరిగినచో, సామాను బరువులో పెరుగుదల శాతాన్ని లెక్కించండి.

A. 20% ✓

B. 120%

C. 90%

D. 60%

Q28 Arithmetic

వడ్డీ అర్ధ సాలీనా లెక్కించే పద్ధతిలో, షగున్ సంవత్సరానికి 40% చక్రవడ్డీతో ₹30,000 పెట్టుబడి పెట్టినది. 24 నెలల తర్వాత ఆమె ₹4x పొందినట్లయితే, 1.5x విలువ (₹ లో) ఎంత?

A. 62,208

B. 15,552

C. 40,250

D. 23,328 ✓

Q29 Arithmetic

$\left(\frac{1}{6}\right)^{-3} + \left(\frac{1}{2}\right)^{-3} + \left(\frac{1}{3}\right)^{-3}$. విలువ కనుగొనండి.

A. 254

B. 252

C. 251 ✓

D. 244

Q30 Arithmetic

అల్కా ఒక పనిని 18 రోజుల్లో పూర్తి చేయగలదు. శైలజ అల్కా కంటే 20% ఎక్కువ సమర్థత కలిగి ఉంటే, ఇద్దరూ కలిసి ఆ పనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలరు?

A. 8

B. $8\frac{2}{11}$ ✓

C. $7\frac{2}{11}$

D. 7

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q31 Arithmetic

పైపు P ఒక ట్యాంకులోని $\frac{4}{9}$ భాగాన్ని 28 గంటల్లో నింపగలదు మరియు పైపు Q అదే ట్యాంకులోని $\frac{3}{5}$ భాగాన్ని 27 గంటల్లో నింపగలదు. P మరియు Q రెంటినీ 3 గంటలపాటు తెరిచి, తర్వాత రెంటినీ మూసివేశారు. తరువాత పైపు R ని మాత్రమే తెరవగా, అది ట్యాంకులోని నీటిని 8 గంటల్లో ఖాళీ చేసింది. పైపులు P, Q మరియు R కలిసి ఖాళీ ట్యాంకును ఈ సమయంలో నింపగలవు:

A. 40 గంటలు

B. 42 గంటలు ✓

C. 57 గంటలు

D. 51 గంటలు

Q32 Arithmetic

రైలు A 7:40 AM కి స్టేషన్ M నుంచి బయలుదేరి అదే రోజు 2:40 PM కి స్టేషన్ N చేరుకుంటుంది. రైలు B 9:40 AM కి స్టేషన్ N నుంచి బయలుదేరి అదే రోజు 2:40 PM కి స్టేషన్ M కి చేరుకుంటుంది. A మరియు B రైళ్లు కలిసే సమయాన్ని కనుగొనండి.

A. 11:23 PM

B. 5:12 PM

C. 10:29 PM

D. 11:45 AM ✓

Q33 Arithmetic

$$6 \times \frac{1}{7} \div \frac{3}{7} + \left(\frac{45}{24} - \frac{2}{3} + \frac{7}{6} \times \frac{2}{7}\right)$$

A. $\frac{25}{24}$

B. $\frac{25}{84}$

C. $\frac{85}{84}$

D. $\frac{85}{24}$ ✓

Q34 Arithmetic

ఇచ్చిన సమాసం $\frac{0.4 \times 0.4 + 0.04 \times 0.04 - 0.8 \times 0.04}{0.72}$ కి సూక్ష్మీకరించిన విలువని కనుగొనండి.

A. 0.118

B. 0.18 ✓

C. 0.018

D. 0.72

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q35 Arithmetic

విలువ కనుగొనండి:

$$\sqrt{256} + \sqrt{0.0121} - \sqrt{4.41} =$$

A. 2.57

B. 4.21

C. 14.01 ✓

D. 6.12

General Intelligence and Reasoning

35 Questions • Answer Key

Q36 General Intelligence and Reasoning

క్రింది సంఖ్యా శ్రేణిని పరిశీలించి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. లెక్కింపు ఎడమ నుండి కుడికి మాత్రమే చేయాలి. (సంఖ్యలన్నీ ఒకే అంకె గల సంఖ్యలు మాత్రమే)

(ఎడమ) 6 7 6 5 2 2 7 3 1 2 8 8 1 2 7 6 8 9 7 1 4 8 2 (కుడి)

ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక సరి అంకె మరియు తక్షణమే తరువాత కూడా ఒక సరి అంకె ఉండేటువంటి సరి అంకెలు శ్రేణిలో ఎన్ని ఉన్నాయి?

A. మూడు

B. ఒకటి

C. ఏదీ లేదు

D. రెండు ✓

Q37 General Intelligence and Reasoning

+ అంటే −, − అంటే ×, × అంటే ÷ మరియు ÷ అంటే + అయితే, అప్పుడు కింది సమీకరణంలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?
98 × 14 + 6 ÷ 36 − 8 = ?

A. 289 ✓

B. 288

C. 287

D. 290

Q38 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి రావాలి?

1, 4, 5, 22, 113, 2490, ?

A. 281380

B. 2817385

C. 281370

D. 281375 ✓

Q39 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా ఒక నిర్దిష్ట మార్గంలో RKQA అనేది SMTEకి సంబంధించినది. అదే విధంగా, WLNU అనేది XNQYకి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి, ఇచ్చిన ఐచ్చికాలలో XHPB దేనికి సంబంధించినది?

A. YKSE

B. YJSF ✓

C. YKTF

D. YISF

Q40 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర సమూహాలలో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకేలా ఉంటూ, ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందని అక్షర సమూహం ఏది?
(గమనిక: భిన్నంగా ఉండే పదం అక్షర సమూహంలో హల్లులు / అచ్చుల సంఖ్య లేదా వాటి స్థానాలపై ఆధారపడి ఉండదు.)

A. PKS

B. LGO

C. SNV

D. UPY ✓

Q41 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

16 23 38 69 132 ?

A. 260

B. 261

C. 258

D. 259 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q42 General Intelligence and Reasoning

K, I, T, S, W, A, మరియు N లు ఒక గుండ్రటి బల్ల చుట్టూ కేంద్రాభిముఖంగా కూర్చున్నారు. N అనువ్యక్తి A కి ఎడమవైపు మూడవ స్థానంలో మరియు W కి తక్షణమే కుడివైపున కూర్చున్నాడు. N మరియు I ల మధ్య K మాత్రమే కూర్చున్నాడు. W మరియు S ల మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చున్నాడు. T కి తక్షణమే కుడివైపున ఎవరు కూర్చున్నారు?

A. N
B. W ✓
C. A
D. I

Q43 General Intelligence and Reasoning

క్రింది సంఖ్యా సమితుల మధ్య గల సంబంధంలాంటి సంబంధాన్నే కలిగి ఉన్న సంఖ్యా సమితిని ఐచ్ఛికంగా ఎంచుకోండి.

(గమనిక: సంఖ్యలను వాటి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై గణిత పరిక్రియలు చేయాలి. ఉదా. 13 – 13 కి కలపడం/నుంచి తీసివేయడం/తో గుణించడం వంటి పరిక్రియలను 13 పై చేయవచ్చు కానీ 13ని 1 మరియు 3గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై గణిత పరిక్రియలు చేయడం అనుమతించబడదు.)

(2, 3, 13)
(7, 8, 113)

A. (8, 5, 75)
B. (11, 4, 155)
C. (5, 9, 106) ✓
D. (3, 5, 37)

Q44 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'GROW' అనేది '2571' గా మరియు 'WORK' అనేది '5742' గా కోడ్ చేసినచో, ఇచ్చిన కోడ్ భాషలో 'K' కి కోడ్ ఏమిటి?

A. 4 ✓
B. 5
C. 7
D. 2

Q45 General Intelligence and Reasoning

T, A, B, L, E మరియు S లలో ప్రతిఒక్కరూ ఒకే భవనంలోని ఆరు వేర్వేరు అంతస్తులలో నివసిస్తున్నారు. భవనంలోని అత్యంత క్రింది అంతస్తు నెంబర్ 1గా, దాని పైన ఉన్నది నెంబర్ 2గా, ఆ విధంగా అత్యంత పై అంతస్తు నెంబర్ 6 గా లెక్కించబడతాయి. T అనువ్యక్తి అంతస్తు నెంబర్ 4 లో నివసిస్తున్నాడు. ఇద్దరు వ్యక్తులు మాత్రమే T మరియు L మధ్య నివసిస్తున్నారు. T మరియు A మధ్య B మాత్రమే నివసిస్తున్నాడు. E అనువ్యక్తి T కి తక్షణమే కింద నివసిస్తున్నాడు. అంతస్తు నెంబర్ 2 లో ఎవరు నివసిస్తున్నారు?

A. S ✓
B. T
C. L
D. B

Q46 General Intelligence and Reasoning

క్రింద ఇచ్చిన రెండు జతలు అనుసరించు అదే నమూనాను అనుసరించే జతను ఎంచుకోండి. రెండు జతలూ ఒకే నమూనాను అనుసరిస్తాయి.

LBV : OEY
GMR : JPU

A. RHS : UKW
B. SOG : VRJ ✓
C. ODL : RGI
D. LCD : OZG

Q47 General Intelligence and Reasoning

ఈ ప్రశ్న క్రింద ఇచ్చిన ఐదు మూడంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.

(ఎడమ) 568 329 746 183 275 (కుడి)

(ఉదాహరణ: 697 – మొదటిఅంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)

(గమనిక: పరిక్రియలన్నీ ఎడమ నుంచి కుడి వైపుకు చేయాలి)

రెండవ గరిష్ట సంఖ్యలోని మూడవ అంకెను రెండవ కనిష్ట సంఖ్యలోని మూడవ అంకెకు కలిపితే ఫలితం ఏమిటి?

A. 10
B. 12
C. 14
D. 13 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play
generated by rank.qmaths.in

Q48 General Intelligence and Reasoning

ఏడుగురు వ్యక్తులు A, B, C, D, E, F మరియు G లు ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో కూర్చున్నారు. నలుగురు మాత్రమే B కి కుడి వైపున కూర్చుంటారు. నలుగురు మాత్రమే E కి ఎడమ వైపు కూర్చుంటారు. F అనే వ్యక్తి D కి కుడి వైపున, కానీ B కి ఎడమ వైపున కూర్చుంటాడు. C అనే వ్యక్తి G కి ఎడమ వైపున మూడవస్థానంలో కూర్చుంటాడు.
A కి ఎడమ వైపున ఎంతమంది కూర్చుంటారు?

A. ముగ్గురు
B. ఐదుగురు ✓
C. నలుగురు
D. ఇద్దరు

Q49 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇచ్చిన సమాచారం సత్యమని భావిస్తూ, మనకు సాధారణంగా తెలిసిన వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నట్టు అనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ప్రకటనలను ఏది/ఏవి తార్కికంగా అనుసరిస్తుందో/స్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు:
అన్ని ట్రేలు కార్పెట్లు.
కార్పెట్ ఏదీ ఒక బిన్ కాదు.

తీర్మానాలు:
(I) : ట్రే ఏదీ ఒక బిన్ కాదు.
(II) : కొన్ని బిన్నులు కార్పెట్లు.

A. తీర్మానం (I) కానీ లేదా (II) కానీ ఏదీ అనుసరించదు.
B. రెండు తీర్మానాలు (I) మరియు (II) అనుసరిస్తాయి.
C. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది. ✓
D. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది.

Q50 General Intelligence and Reasoning

ఒకవేళ '+' మరియు '÷' లను పరస్పరం మార్చి, '−' మరియు '×' లను పరస్పరం మార్చినట్లైతే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

15 × 2 − 48 + 4 ÷ 5 = ?

A. 4
B. −9
C. −4 ✓
D. 8

Q51 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'all eyes on' అనేది 'yu re dc' గా మరియు 'two eyes only' అనేది 'dc fr fe' గా కోడ్ చేయబడినచో, ఇచ్చిన కోడ్ భాషలో 'eyes' ఎలా కోడ్ చేయబడుతుంది?

A. yu
B. sw
C. dc ✓
D. re

Q52 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలో ప్రశ్న గుర్తు (?) స్థానంలో ఏది రావాలి?

31, 34, 40, 49, 61, ?

A. 78
B. 74
C. 72
D. 76 ✓

Q53 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇవ్వబడిన సమాచారం నిజమని భావించి, సాధారణంగా తెలిసిన వాస్తవాలతో విభేదిస్తున్నట్లు కనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ఏది(వి) ప్రకటనలను తార్కికంగా అనుసరిస్తుందో (స్తాయో) నిర్ణయించండి.

ప్రకటనలు:
కొన్ని పాత్రలు కంటైనర్లు.
అన్ని ఓడలు కంటైనర్లు.

తీర్మానాలు:
(I) కొన్ని పాత్రలు ఓడలు.
(II) అన్ని కంటైనర్లు ఓడలు.

A. తీర్మానం (I) లేదా (II) ఏదీ అనుసరించదు. ✓
B. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది.
C. తీర్మానాలు (I) మరియు (II) రెండూ అనుసరిస్తాయి.
D. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది.

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play
generated by rank.qmaths.in

Q54 General Intelligence and Reasoning

ధృవ్ బిందువు A నుండి ప్రారంభమై తూర్పు వైపు 6 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడివైపు తిరిగి 11 km డ్రైవ్ చేసి మళ్ళీ కుడివైపు తిరిగి 21 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడివైపు తిరిగి 11 km డ్రైవ్ చేసి, చివరిగా మళ్ళీ కుడివైపు తిరిగి 5 km డ్రైవ్ చేసి బిందువు P వద్ద ఆగుతాడు. బిందువు A ని మళ్ళీ చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశ వైపు డ్రైవ్ చేయాలి? (పేర్కొనకపోతే తప్ప మలుపులన్నీ 90° మలుపులు మాత్రమే.)

A. పశ్చిమం వైపు 9 km

B. పశ్చిమం వైపు 11 km

C. తూర్పు వైపు 10 km ✓

D. ఉత్తరం వైపు 10 km

Q55 General Intelligence and Reasoning

క్రింది సంఖ్యా శ్రేణిని పరిశీలించి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. లెక్కింపు ఎడమ నుండి కుడికి మాత్రమే చేయాలి. (సంఖ్యలన్నీ ఒకే అంకె గల సంఖ్యలు మాత్రమే)

(ఎడమ) 3 2 4 9 1 8 7 6 3 2 1 5 6 4 7 8 3 9 4 6 5 7 4 1 5 7 2 (కుడి)

ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక సంపూర్ణ వర్గం మరియు తక్షణమే తరువాత ఒక బేసి అంకె ఉండేటువంటి సరి అంకెలు ఎన్ని ఉన్నాయి?

(గమనిక: 1 కూడా ఒక సంపూర్ణ వర్గం)

A. మూడు

B. మూడు కంటే ఎక్కువ

C. ఒకటి

D. రెండు ✓

Q56 General Intelligence and Reasoning

Mr.E బిందువు A నుండి ప్రారంభమై పశ్చిమం వైపు 2 km డ్రైవ్ చేసి, ఎడమ వైపు తిరిగి 8 km డ్రైవ్ చేసి కుడివైపు తిరిగి 3 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడివైపు తిరిగి 9 km డ్రైవ్ చేసి మళ్ళీ కుడివైపు తిరిగి 7 km డ్రైవ్ చేస్తాడు. అతను చివరిగా కుడివైపు తిరిగి 1 km డ్రైవ్ చేసి బిందువు P వద్ద ఆగుతాడు. బిందువు A ని మళ్ళీ చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశ వైపు డ్రైవ్ చేయాలి? (పేర్కొనకపోతే తప్ప అన్ని మలుపులు 90° మలుపులు మాత్రమే.)

A. పశ్చిమం వైపు 2 km ✓

B. ఉత్తరం వైపు 9 km

C. దక్షిణం వైపు 3 km

D. తూర్పు వైపు 8 km

Q57 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా ఒక నిర్దిష్ట మార్గంలో WOKY అనేది KEYO కి సంబంధించినది. అదే విధంగా, AAOK అనేది OQCA కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి, QWEG అనేది క్రింది ఐచ్చికాలలో దేనికి సంబంధించినది?

A. MEWS

B. EMWS

C. EMSW ✓

D. MESW

Q58 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'snakes has venom' అనేది 'vu mu wu' గా మరియు 'I hate snakes' అనేది 'au vu uu' గా కోడ్ చేసినచో, ఇచ్చిన కోడ్ భాషలో 'snakes' ఎలా కోడ్ చేయబడుతుంది?

A. wu

B. uu

C. vu ✓

D. mu

Q59 General Intelligence and Reasoning

మొత్తం 29 మంది ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో నిలబడి ఉన్నారు. పీటర్ కుడి చివరి నుంచి 11వ స్థానంలో ఉండగా, రాబిన్ ఎడమ చివరి నుంచి 9వ స్థానంలో ఉన్నాడు. పీటర్ మరియు రాబిన్ మధ్య ఎంతమంది వ్యక్తులు ఉన్నారు?

A. 8

B. 9 ✓

C. 10

D. 7

Q60 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర సమూహాలలో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకేలా ఉంటూ, ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందని అక్షర సమూహం ఏది? (గమనిక: భిన్నంగా ఉండే పదం అక్షర సమూహంలో హల్లులు / అచ్చుల సంఖ్య లేదా వాటి స్థానాలపై ఆధారపడి ఉండదు.)

A. EH - GJ

B. TW - VY

C. IT - PR ✓

D. QT - SV

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q61 General Intelligence and Reasoning

ఏడుగురు వ్యక్తులు L, M, N, O, P, Q, మరియు R లు ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో కూర్చున్నారు. ఇద్దరు వ్యక్తులు మాత్రమే L కి ఎడమ వైపున కూర్చుంటారు. L మరియు P మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే కూర్చుంటారు. L కి కుడి వైపున రెండవ స్థానంలో M కూర్చుంటాడు. ఇద్దరు వ్యక్తులు మాత్రమే M మరియు Q మధ్య కూర్చుంటారు. R అనే వ్యక్తి O కి కుడివైపు ఒకానొక స్థానంలో మరియు N కి ఎడమ వైపున ఒకానొక స్థానంలో కూర్చుంటాడు. R కి కుడి వైపున ఎంతమంది కూర్చుంటారు?

A. ఇద్దరు
B. ఒకరు
C. ముగ్గురు ✓
D. నలుగురు

Q62 General Intelligence and Reasoning

క్రింది శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) ని భర్తీ చేయగల అక్షర-సమూహాన్ని క్రింది ఐచ్చికాల నుండి ఎంచుకోండి.

EDC JIH ONM TSR ?

A. WXY
B. YWX
C. YXW ✓
D. WYX

Q63 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం(?) స్థానంలో ఏమి రావాలి?

RDL TFO VHR XJU ?

A. ALY
B. ALX
C. ZLY
D. ZLX ✓

Q64 General Intelligence and Reasoning

క్రింది శ్రేణిలోని ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయగల అక్షర-సమూహాన్ని క్రింది ఐచ్చికాల నుండి ఎంచుకోండి.

QSD YAL GIT OQB ?

A. YHT
B. WJY
C. YTH
D. WYJ ✓

Q65 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,
'A # B' అంటే 'A అనే వ్యక్తి B కి కుమారుడు',
'A % B' అంటే 'A అనే వ్యక్తి B కి సోదరుడు',
'A − B' అంటే 'A అనే వ్యక్తి B కి భార్య' మరియు
'A @ B' అంటే 'A అనే వ్యక్తి B కి తండ్రి' అని అర్థం.

పైవాటి ఆధారంగా, 'C @ O % M − P # K' అయితే, C అనువ్యక్తి K కి ఏమవుతారు?

A. కుమారుడి భార్యకి తండ్రి ✓
B. కుమారుడి భార్యకి సోదరుడు
C. భార్యకి సోదరుడు
D. భార్యకి తండ్రి

Q66 General Intelligence and Reasoning

'+' మరియు '−' లను పరస్పరం మార్చి, '÷' మరియు '×' లను పరస్పరం మార్చినట్లైతే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

15 ÷ 8 − 16 × 4 + 9 = ?

A. 120
B. 105
C. 110
D. 115 ✓

Q67 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇచ్చిన సమాచారం సత్యమని భావిస్తూ, మనకు సాధారణంగా తెలిసిన వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నట్టు అనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ప్రకటనలను ఏది/ఏవి తార్కికంగా అనుసరిస్తుందో/స్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు :
అన్ని ఇంజన్లు కీలు.
కొన్ని కీలు రైళ్లు.

తీర్మానాలు:
(I) : కొన్ని కీలు ఇంజిన్లు.
(II) : కొన్ని రైళ్లు ఇంజిన్లు.

A. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది.
B. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది. ✓
C. రెండు తీర్మానాలు (I) మరియు (II) అనుసరిస్తాయి.
D. 4. తీర్మానం (I) కానీ లేదా తీర్మానం (II) ఏదీ అనుసరించదు.

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q68 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,
A + B అంటే 'A అనేవ్యక్తి B కి తల్లి',
A − B అంటే 'A అనేవ్యక్తి B కి సోదరుడు',
A × B అంటే 'A అనేవ్యక్తి B కి భార్య',
మరియు A ÷ B అంటే 'A అనేవ్యక్తి B కి తండ్రి' అని అర్థం.

'D + F − G × E ÷ H' అయితే, D అనువ్యక్తి Eకి ఏమవుతారు?


A. తల్లి


B. భార్య యొక్క సోదరుడు


C. సోదరుడి భార్య


D. భార్య యొక్క తల్లి ✓


Q69 General Intelligence and Reasoning



A. 

B. 


C.  ✓


D. 

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play


generated by rank.qmaths.in


Q70 General Intelligence and Reasoning



A. 

B. 

C. 

D. 

General Awareness

50 Questions • Answer Key

Q71 General Awareness

భారతదేశంలో ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటల సమూహాన్ని గుర్తించండి?

A. 1. వేరుశనగ మరియు బార్లీ

B. శనగ మరియు ఆవాలు

C. కంది మరియు ప్రత్తి ✓

D. 4. జనపనార మరియు గోధుమ

Q72 General Awareness

క్రింది వాటిలో అల్లావుద్దీన్ ఖాన్ భారతదేశంలోని ఏ సంగీత వాయిద్యంతో సంబంధం కలిగి ఉన్నారు?

A. వీణ

B. సంతూర్

C. సితార్

D. సరోద్ ✓

Q73 General Awareness

భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల భావన ఏ దేశ రాజ్యాంగం నుండి తీసుకోబడింది?

A. ఐర్లాండ్ ✓

B. ఫ్రాన్స్

C. స్పెయిన్

D. ది యుయస్

Q74 General Awareness

'ఫుట్' అనే యూనిట్ క్రింది ఏ యూనిట్ల సిస్టంకి చెందినది?

A. MKS సిస్టం

B. SI సిస్టం

C. FPS సిస్టం ✓

D. CGS సిస్టం

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q75 General Awareness

ఉత్తరాది మైదానాలు మరియు దక్కన్ పీఠభూమి మధ్య సహజ సరిహద్దుగా పనిచేయు పర్వత శ్రేణి ఏది?

A. హిమాలయాలు

B. సాత్పూర

C. ఆరావళి

D. వింధ్య ✓

Q76 General Awareness

డిసెంబరు 2024లో, భారతదేశంలో SME IPO ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి సెబీ ఈ క్రింది చర్యల్లో దేన్ని ప్రకటించింది?

A. ప్రమోటర్ల ఆఫర్ ఫర్ సేల్ (OFS) ఇప్పుడు జారీ పరిమాణం(ఇష్యూ సైజ్)లో 30%కి క్యాప్(పరిమితం) చేయబడింది.

B. ప్రమోటర్లు IPOలో తమ హోల్డింగ్(పెట్టుబడులు)లో 85% కంటే ఎక్కువ విక్రయించకుండా నియంత్రించబడ్డారు.

C. SME IPOలలో కనీస వాటాదారుల సంఖ్యల అవసరాన్ని SEBI తొలగించింది.

D. ప్రమోటర్లు IPOలో తమ హోల్డింగ్(పెట్టుబడులు)లో 50% కంటే ఎక్కువ విక్రయించకుండా నియంత్రించబడ్డారు. ✓

Q77 General Awareness

2030 నాటికి భారతదేశ జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద గ్రీన్ హైడ్రోజన్ లక్షిత ఉత్పాదన సామర్థ్యం ఎంత?

A. సంవత్సరానికి 10 MMT లు

B. సంవత్సరానికి 125 MMT లు

C. సంవత్సరానికి 90 MMT లు

D. సంవత్సరానికి 5 MMT లు ✓

Q78 General Awareness

నవంబర్ 2024లో, FY25 కి గాను ఏ ప్రభుత్వ రంగ సంస్థలో ₹10,700 కోట్ల ఈక్విటీ ఇన్ఫ్యూజన్ ని క్యాబినెట్ ఆమోదించింది?

A. ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

B. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ✓

C. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్

D. యాంట్రిక్స్ కార్పొరేషన్

Q79 General Awareness

భారత్ మరియు UAE మధ్య ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం (BIT) ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

A. ఫిబ్రవరి 2024

B. ఆగస్టు 2024 ✓

C. జనవరి 2024

D. సెప్టెంబర్ 2024

Q80 General Awareness

బీహార్ లో 1857 తిరుగుబాటుకు ఎవరు నాయకత్వం వహించారు?

A. లక్ష్మి బాయి మరియు తాంతియా తోపే

B. మౌల్వి లియాఖత్ అలీ

C. కున్వర్ సింగ్ ✓

D. ఖాన్ బహదూర్ ఖాన్

Q81 General Awareness

క్రింది వారిలో అక్బర్ నామా ఎవరు రచించారు?

A. అబుల్ ఫజల్ ✓

B. బాబర్

C. బర్ని

D. బీర్బల్

Q82 General Awareness

ఉన్నత విద్యా శాఖ నుండి ఉపాధ్యాయులు మరియు నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ నుండి ఉపాధ్యాయులతో సహా ఎంత మంది ఉపాధ్యాయులు 2024 జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక చెయ్యబడ్డారు?

A. 50

B. 82 ✓

C. 106

D. 65

Q83 General Awareness

2024 బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఏ రంగానికి గణనీయంగా ₹1.52 లక్షల కోట్లు కేటాయించబడింది?

A. మౌలిక సదుపాయాలు

B. సాంకేతికత

C. రియల్ ఎస్టేట్

D. వ్యవసాయం ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q84 General Awareness

వేగవంతమైన వాహనం _____కారణంగా రహదారి వంపులో జారిపోవచ్చు.

A. గురుత్వాకర్షణ బలం

B. అభికేంద్ర బలం

C. అపకేంద్ర బలం ✓

D. ఘర్షణ బలం

Q85 General Awareness

ఆగస్టు 2024లో సెమీకండక్టర్ పరిశ్రమ కోసం IIT గువహటి అభివృద్ధి చేసిన అధునాతన మెషీన్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ పేరు ఏమిటి?

A. WEKA

B. GAP

C. SHARK

D. LEAP ✓

Q86 General Awareness

కింది వ్యక్తులలో, భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఫ్లూట్(మురళి) వాయిద్యకారుడు ఎవరు?

A. జాకీర్ హుస్సేన్

B. ఎస్వీ రాజారావు

C. హరి ప్రసాద్ చౌరాసియా ✓

D. కేవీ ప్రసాద్

Q87 General Awareness

ఒక ఘనంలో 64 mL నీరు ఉన్నచో, ఆ ఘనం యొక్క భుజం పొడవు _____ అవుతుంది.

A. 8 m

B. 4 mL

C. 4 m

D. 4 cm ✓

Q88 General Awareness

జమీందారీ వ్యవస్థను రద్దు చెయ్యడమనేది భారత రాజ్యాంగంలోని ఏ రాష్ట్ర విధాన ఆదేశిక సూత్రాన్ని సాధించడం లక్ష్యంగా కలిగివుంది?

A. అంతర్జాతీయ శాంతి

B. పర్యావరణ పరిరక్షణ

C. ఆర్థిక మరియు సామాజిక న్యాయం ✓

D. విద్యను ప్రోత్సహించడం

Q89 General Awareness

సెక్యూరిటీస్ అప్పీలేట్ ట్రిబ్యునల్ (SAT) ఏ చట్టం కింద స్థాపించబడింది?

A. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం, 1992 ✓

B. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్, 2019

C. కంపెనీల చట్టం, 1956

D. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 1999

Q90 General Awareness

ఉత్తర అండమాన్ మరియు దక్షిణ అండమాన్ దీవులను ఏది వేరు చేస్తుంది?

A. టెన్ డిగ్రీ ఛానల్ ✓

B. కోకో ఛానల్

C. డంకన్ పాసేజ్

D. పాక్ జలసంధి

Q91 General Awareness

అన్నవాహిక మానవ శరీరంలో ఏ ప్రధాన అవయవ వ్యవస్థకు చెందినది?

A. శ్వాసకోశ వ్యవస్థ

B. నాడీ వ్యవస్థ

C. జీర్ణ వ్యవస్థ ✓

D. అంతస్స్రావి వ్యవస్థ

Q92 General Awareness

క్రింది వారిలో, సెప్టెంబర్ 2024లో జరిగిన అజర్‌బైజాన్ గ్రాండ్ ప్రిక్స్‌లో తన మొదటి ఫార్ములా 1 విజయాన్ని ఎవరు సాధించారు?

A. మాక్స్ వెర్స్టాపెన్(Max Verstappen)

B. లాండో నోరిస్(Lando Norris)

C. ఆస్కార్ పియాస్త్రి(Oscar Piastri) ✓

D. చార్లెస్ లెక్లెర్క్(Charles Leclerc)

Q93 General Awareness

2011 జనగణన ప్రకారం, భారతదేశ జనాభా సాంద్రత ఎంత?

A. 1. ప్రతి km^2 కి 325 మంది

B. 2. ప్రతి km^2 కి 382 మంది ✓

C. 3. ప్రతి km^2 కి 420 మంది

D. 4. ప్రతి km^2కి 350 మంది

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q94 General Awareness

పంచవర్ష ప్రణాళిక అను భావన ఏ దేశం నుండి ప్రేరణ పొందినది?

A. ఫ్రాన్స్

B. సోవియట్ యూనియన్ ✓

C. యునైటెడ్ స్టేట్స్

D. యునైటెడ్ కింగ్‌డమ్

Q95 General Awareness

భారతదేశ మూడవ పంచవర్ష ప్రణాళిక విఫలమవడానికి ప్రధాన కారణం ఏమిటి?

A. చమురు సంక్షోభం

B. ప్రపంచ ఆర్థిక మాంద్యం

C. 1965 ఇండో-పాక్ యుద్ధం మరియు కరువు ✓

D. 1962 ఇండో-చైనా యుద్ధం

Q96 General Awareness

భారతదేశంలో ఆస్తి వివాదాలు, విడాకులు మరియు వినియోగదారుల సమస్యలు వంటి సివిల్ కేసులను నిర్వహించే భాద్యత ఏ కోర్టుది?

A. సివిల్ కోర్టు ✓

B. క్రిమినల్ కోర్టు

C. రెవెన్యూ కోర్టు

D. సెషన్స్ కోర్టు

Q97 General Awareness

భారతీయ వ్యవసాయంపై బ్రిటిష్ భూ ఆదాయ వ్యవస్థ ప్రభావం ఏమిటి?

A. రైతులపై పన్నుల భారం తగ్గించింది

B. మెరుగైన నీటిపారుదల వ్యవస్థలు

C. వ్యవసాయంలో సాంకేతిక పురోగతిని ప్రోత్సహించింది

D. రైతులను దోపిడీ చేసే భూస్వాముల వర్గాన్ని సృష్టించారు ✓

Q98 General Awareness

ఐక్యత మరియు జాతీయవాద భావాన్ని ప్రోత్సహించడానికి తిలక్ 1893లో ఏ పండుగను ప్రవేశపెట్టాడు?

A. గణపతి పండుగ ✓

B. శివాజీ పండుగ

C. హోలీ పండుగ

D. దీపావళి పండుగ

Q99 General Awareness

క్రింది వాటిలో, జయదేవ్ వ్రాసిన పుస్తకం పేరు తెలుపండి:

A. బృహద్దేశీ

B. శిశుపాల వధ

C. గహ సత్తసై

D. గీత గోవింద ✓

Q100 General Awareness

అమెరికాలోని కొలరాడోలో జరిగిన అండర్-19 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2024లో 19 మంది బాక్సర్లతో కూడిన భారత జట్టు మొత్తం ఎన్ని పతకాలను గెలుచుకుంది?

A. 12

B. 19

C. 10

D. 17 ✓

Q101 General Awareness

క్రింది వాటిలో భారతదేశంలో అత్యంత ఉత్తరాన ఉన్న రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతం ఏది?

A. ఉత్తరాఖండ్

B. జమ్మూ మరియు కాశ్మీర్ ✓

C. పంజాబ్

D. హిమాచల్ ప్రదేశ్

Q102 General Awareness

2024లో మహిళల కోసం ప్రత్యేకంగా బంధన్ బ్యాంక్ ప్రారంభించిన సేవింగ్స్ అకౌంట్ పేరు ఏమిటి?

A. అవని(Avni) ✓

B. మహిళ(Mahila)

C. నారి(Nari)

D. సఖి(Sakhi)

Q103 General Awareness

మాతృభూమికి కీర్తనగా బంకిం చంద్ర చటోపాధ్యాయ 'వందేమాతరం'ని ఏ కాలంలో వ్రాశారు?

A. 1840లు-1850లు

B. 1890లు-1900లు

C. 1850లు-1860లు

D. 1870లు-1880లు ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q104 General Awareness

ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త అయిన హంఫ్రీ డేవీ క్రింది వాటిలో ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా అత్యంత రియాక్టివ్ ఆల్కలై(ప్రతిక్రియాశీల క్షార) లోహాలైన, ముఖ్యంగా సోడియం మరియు పొటాషియంలను కనుగొని, వేరు చేశారు:

A. భర్జన ప్రక్రియ మరియు భస్మీకరణం

B. విద్యుద్విశ్లేషణ ✓

C. కార్బన్ తో క్షయకరణం

D. ప్రగలనం

Q105 General Awareness

రాజ్యాంగ సవరణ బిల్లు ఒక చట్టంగా మారాలంటే ఎవరి ఆమోదం అవసరం?

A. భారత ప్రధాన న్యాయమూర్తి

B. భారత రాష్ట్రపతి ✓

C. లోక్ సభ స్పీకర్

D. భారత ప్రధాని

Q106 General Awareness

షెడ్యూల్డ్ ప్రాంతాల, గిరిజన ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన నిబంధనలు క్రింది ఏ అధికరణంలో పేర్కొనబడ్డాయి?

A. అధికరణం 248

B. అధికరణం 244 ✓

C. అధికరణం 246

D. అధికరణం 242

Q107 General Awareness

2011 జనగణన ప్రకారం, భారతదేశంలో బాలల జనాభా (0-6 సంవత్సరాలు) మొత్తం జనాభాలో సుమారుగా ఎంత శాతం ఉంది?

A. 17.1%

B. 16.1%

C. 13.1% ✓

D. 12.1%

Q108 General Awareness

సెబీ సంస్కరణల ప్రకారం, డెరివేటివ్స్ మార్కెట్‌లో గడువు ముగిసిన రోజున క్యాలెండర్ స్ప్రెడ్ బెనిఫిట్ తొలగింపు ఈ తేదీ నుండి అమలులోకి వచ్చింది:

A. 20 డిసెంబర్ 2024

B. 1 జనవరి 2025

C. 1 ఫిబ్రవరి 2025 ✓

D. 31 మార్చి 2025

Q109 General Awareness

దీనికొరకు ఆర్థిక స్వావలంబన అవసరమని అతివాదులు నమ్మారు:

A. బ్రిటిష్ దోపిడీని ఎదుర్కోవడం ✓

B. బ్రిటిష్ అధికారాన్ని బలోపేతం చేయడం

C. పన్నును పెంచడం

D. ఎగుమతులను పెంచడం

Q110 General Awareness

మొఘలులు ఏ వంశానికి చెందిన వారసులు?

A. ఆఫ్గనులు

B. ఛాంగ్ తాయి తుర్క్ మంగోలులు ✓

C. మంగోలులు

D. తురుష్కులు

Q111 General Awareness

భారత రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల సభ్యుల నియామక అథారిటీగా ఎవరు పరిగణించబడతారు?

A. గవర్నర్ ✓

B. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్

C. రాష్ట్రపతి

D. సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి

Q112 General Awareness

బౌద్ధ సాహిత్య రచన 'మహావంశం' ఈ క్రింది భాషలలో మొదటగా దేనిలో వ్రాయబడింది?

A. చైనీస్

B. టిబెటన్

C. పాలీ ✓

D. ప్రాకృతం

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q113 General Awareness

1858 చివరలో, 1857 తిరుగుబాటు కుప్పకూలినప్పుడు, నానా సాహిబ్ ఏ ప్రదేశానికి తప్పించుకున్నాడు?

A. చైనా

B. బర్మా (ప్రస్తుత మయన్మార్)

C. భూటాన్

D. నేపాల్ ✓

Q114 General Awareness

కింది ద్వీప సమూహాలలో అతి తక్కువ భూభాగాన్ని కలిగి ఉన్న ద్వీప సమూహం ఏది?

A. లక్షద్వీప్ దీవులు ✓

B. నికోబార్ దీవులు

C. రిచీ ద్వీపసమూహం

D. అండమాన్ దీవులు

Q115 General Awareness

క్రింది వాటిలో, ముగ్గురు వ్యోమగాముల బృందాన్ని మూడు రోజుల పాటు భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలోకి పంపడాన్ని లక్ష్యంగా పెట్టుకున్న మిషన్ ఏది?

A. చంద్రయాన్-2

B. మిషన్ మంగళ్

C. భాస్కర్-1

D. గగన్‌యాన్ ✓

Q116 General Awareness

స్వాతంత్ర్యం వచ్చిన సమయానికి భారతదేశ జనాభాలో ఎక్కువ మంది ప్రధాన వృత్తి ఏమిటి?

A. వాణిజ్యం

B. పరిశ్రమలు

C. విద్య

D. వ్యవసాయం ✓

Q117 General Awareness

క్రింది వాటిలో ఆఫ్‌షోరింగ్ భావనను ఉత్తమంగా వివరించునది ఏది?

A. కొన్ని కంపెనీ పనులు లేదా సేవలను తక్కువ ఖర్చులకు ఒక విదేశానికి బదిలీ చేయడం ✓

B. లాభాలను పెంచడానికి కంపెనీలో వేతనాలను తగ్గించడం

C. స్వల్పకాలిక ప్రాజెక్టుల కోసం తాత్కాలిక కార్మికులను నియమించడం

D. వ్యాపార కార్యకలాపాలను ఒకే దేశంలోని మరొక ప్రాంతానికి మార్చడం

Q118 General Awareness

1991 సంస్కరణల్లో ప్రైవేట్ పరిశ్రమలపై ఉన్న పరిమితులను తొలగించడాన్ని ఏ పదం వివరిస్తుంది?

A. సరళీకరణ ✓

B. ప్రపంచీకరణ

C. పారిశ్రామికీకరణ

D. ప్రైవేటీకరణ

Q119 General Awareness

అక్టోబర్ 2024లో, భారతదేశం ఏ దేశంతో కలిసి నసీమ్-అల్-బహర్ అనే ద్వైపాక్షిక నావికా విన్యాసంలో పాల్గొంది?

A. ఒమన్ ✓

B. ఖతార్

C. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

D. సౌదీ అరేబియా

Q120 General Awareness

SBI ఆర్థికవేత్తల ప్రకారం సెప్టెంబర్ 2024 త్రైమాసికంలో భారతదేశానికి అంచనా వేసిన GDP వృద్ధి ఎంత?

A. 7%

B. 6.5% ✓

C. 7.5%

D. 6%

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Arithmetic

35 Questions • Answer Key

Q1 Arithmetic

ఒక తరగతిలోని 45 మంది విద్యార్థులు వారి బరువులను చూసుకున్నారు. 10 మంది విద్యార్థులు సగటున 55 kg బరువును కలిగి ఉండగా, మిగిలిన విద్యార్థులు సగటున 60 kg బరువును కలిగి ఉన్నారు. మొత్తం తరగతి సగటు బరువు (kg లలో): (సమీప పూర్ణాంకానికి సవరించండి)

A. 58
B. 57
C. 56
D. 59 ✓

Q2 Arithmetic

కేశవ్ మరియు తుషార్ అనే ఇద్దరు స్నేహితుల నెలవారీ ఆదాయాలు వరుసగా 5 : 7 నిష్పత్తిలో ఉన్నాయి మరియు వారిలో ప్రతి ఒక్కరూ ప్రతి నెలా ₹93000 ఆదా చేస్తారు. వారి నెలవారీ వ్యయాల నిష్పత్తి 2 : 3 అయితే, కేశవ్ నెలవారీ ఆదాయాన్ని (₹ లో) కనుగొనండి.

A. 466000
B. 464000
C. 651000
D. 465000 ✓

Q3 Arithmetic

ఐదు సంఖ్యల మొత్తం 655. మొదటి రెండు సంఖ్యల సగటు 78 మరియు మూడవ సంఖ్య 110 అయినచో, మిగిలిన రెండు సంఖ్యల సగటును కనుగొనండి?

A. 189
B. 194.5 ✓
C. 195.5
D. 188

Q4 Arithmetic

ఒక సంఖ్యలో 13% లో 2% అనునది ఆ సంఖ్యలో ఎంత శాతం అవుతుంది?

A. 0.26 ✓
B. 15
C. 0.026
D. 26

Q5 Arithmetic

72 km/h వేగంతో ప్రయాణించే బస్సు 15 గంటల్లో ప్రయాణాన్ని పూర్తి చేస్తుంది. అదే దూరాన్ని 12 గంటల్లో ఎంత వేగంతో చేరుకుంటుంది?

A. 90 km/h ✓
B. 89 km/h
C. 99 km/h
D. 84 km/h

Q6 Arithmetic

ఒక బాలుడు 4 km/h వేగంతో పరిగెత్తితే, 79 మీటర్ల భుజము గల ఒక చతురస్రాకార మైదానం చుట్టూ ఒక పూర్తి రౌండ్ పరిగెత్తడానికి ఎన్ని సెకన్లు పడుతుంది?

A. 275
B. 291
C. 284.3 ✓
D. 294

Q7 Arithmetic

కింది వాటిలో ₹34,480 పై గరిష్ట తగ్గింపును ఏది అందిస్తుంది?

A) 7% మరియు 3% అను 2 వరుస తగ్గింపులు
B) 8% మరియు 2% అను 2 వరుస తగ్గింపులు
C) 9.8% అనే ఒకే తగ్గింపు

A. A
B. C
C. C మరియు B సమాన తగ్గింపును అందిస్తాయి
D. B. ✓

Q8 Arithmetic

10 సంఖ్యల మొత్తం 336. వాటి సగటును కనుగొనండి.

A. 32.6
B. 34.6
C. 31.6
D. 33.6 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q9 Arithmetic

రెండు పూర్ణ సంఖ్యల లబ్ధం 1550, మరియు వాటి క.సా.గు. 5 అయినచో, గ.సా.భా.ని కనుగొనండి.

- A. 310 ✓
- B. 155
- C. 300
- D. 150

Q10 Arithmetic

ఒక రేసులో, ఒక అథ్లెట్ మొదటి రౌండ్‌లో 118 సెకన్లలో 354 m దూరాన్ని కవర్ చేస్తాడు. అతను అదే దూరాన్నిరెండవ రౌండ్‌లో 59 సెకన్లలో కవర్ చేశాడు. అథ్లెట్ సగటు వేగం (m/sec లో) ఎంత?

- A. 7
- B. 13
- C. 5
- D. 4 ✓

Q11 Arithmetic

ఒక కుళాయి ఒక తొట్టెను 24 నిమిషాల్లో నింపగలదు మరియు మరొక కుళాయి దానిని 36 నిమిషాల్లో ఖాళీ చేయగలదు. రెండు కుళాయిలనూ విప్పి ఉంచినచో, తొట్టెను నింపడానికి పట్టే సమయం:

- A. 24 నిమిషాలు
- B. 48 నిమిషాలు
- C. 60 నిమిషాలు
- D. 72 నిమిషాలు ✓

Q12 Arithmetic

సంవత్సరానికి 10% బారు వడ్డీతో పెట్టుబడి పెట్టిన కొంత మొత్తం 2 సంవత్సరాల తర్వాత ₹2880 అయినచో, 2 సంవత్సరాలలో అదే వడ్డీ రేటుకు అదే మొత్తంపై బారువడ్డీ (₹ లో) ఎంత?

- A. 960
- B. 240
- C. 480 ✓
- D. 1920

Q13 Arithmetic

N ఘన లోహపు గోళాకార బంతులను కరిగించి, వ్యాసార్ధమనేది గోళాకార బంతి వ్యాసార్ధానికి 5 రెట్లు మరియు ఎత్తు అనేది గోళాకార బంతి వ్యాసార్ధానికి 8 రెట్లు ఉండేలా ఒక స్థూపాకార కడ్డీగా తిరిగి మార్చబడింది. N విలువ:

- A. 75
- B. 100
- C. 175
- D. 150 ✓

Q14 Arithmetic

గణించండి: 41 - [36 - {48 ÷ 2 - (5 - 9 ÷ 3) ÷ 2}]

- A. 29
- B. 27
- C. 30
- D. 28 ✓

Q15 Arithmetic

1128, 1537 మరియు 1834 లను భాగించినప్పుడు వరుసగా 7, 3 మరియు 5 లను శేషాలుగా మిగిల్చే అతిపెద్ద సంఖ్య ఏది?

- A. 43
- B. 59 ✓
- C. 67
- D. 54

Q16 Arithmetic

చక్రవడ్డీతో పెట్టుబడి పెట్టిన కొంత డబ్బు మొత్తం 2 సంవత్సరాలలో ₹9,600 మరియు 3 సంవత్సరాలలో ₹10,800 అయినచో, సంవత్సరానికి వడ్డీ రేటుని కనుగొనండి.

- A. 13.4%
- B. 11.4%
- C. 12.5% ✓
- D. 10.5%

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q17 Arithmetic

P ఒక వస్తువును Q కి 47% లాభంతో అమ్ముతాడు. Q అదే వస్తువును R కి 50% నష్టంతో అమ్ముతాడు. R వస్తువు కోసం ₹6027 చెల్లించినట్లయితే, P చే ఆ వస్తువు ఏ ధరకు (₹లో) కొనుగోలు చేయబడింది?

- A. 8200 ✓
- B. 8197
- C. 8203
- D. 8198

Q18 Arithmetic

మొదటి 120 సరి సంఖ్యల సగటు

- A. 122
- B. 121.5
- C. 121 ✓
- D. 120.5

Q19 Arithmetic

ఒక వ్యక్తి నిలకడ నీటిలో 8.5 km/h వేగంతో నడుపగలడు. 1.5 km/hr వేగంతో ప్రవహించే నదిలో, అతను ఒక ప్రదేశానికి వెళ్లి తిరిగి రావడానికి 51 నిమిషాలు పడుతుంది. ఆ ప్రదేశం ఎంత దూరంలో (km లో) ఉంది?

- A. 7.5
- B. 5.5
- C. 4.5
- D. 3.5 ✓

Q20 Arithmetic

ఐదు సంఖ్యల మొత్తం 655. మొదటి రెండు సంఖ్యల సగటు 75 మరియు మూడవ సంఖ్య 112. అయితే మిగిలిన రెండు సంఖ్యల సగటును కనుగొనండి?

- A. 188
- B. 196.5 ✓
- C. 197.5
- D. 187

Q21 Arithmetic

₹980 మొత్తం 2 : 6 : 12 నిష్పత్తిలో ముగ్గురు వ్యక్తుల మధ్య విభజించబడింది. పంపిణీలో గరిష్ట మరియు కనిష్ట వాటాల (₹లో) మధ్య భేదం:

- A. 546
- B. 425
- C. 511
- D. 490 ✓

Q22 Arithmetic

ఒక పాఠశాలలో 2759 మంది విద్యార్థులు ఉన్నారు. ఆ పాఠశాలలో బాలురు, బాలికల నిష్పత్తి 40: 49 అయినచో ఆ పాఠశాలలో బాలుర సంఖ్యను కనుగొనండి.

- A. 1240 ✓
- B. 1245
- C. 1257
- D. 1248

Q23 Arithmetic

ఒక సమాంతర చతుర్భుజ ఆధారం(భూ) 12 cm మరియు ఎత్తు 5 cm. అయితే ఆ సమాంతర చతుర్భుజ వైశాల్యం ఎంత?

- A. 1. 60 cm^2 ✓
- B. 2. 18 cm^2
- C. 3. 48 cm^2
- D. 4. 24 cm^2

Q24 Arithmetic

A ఒక పనిని 9 రోజుల్లో చేయగలడు. B అదే పనిని 9 రోజుల్లో చేయగలడు. C సహకారంతో వారు 3 రోజుల్లో పనిని పూర్తి చేశారు. C ఒంటరిగా _____రోజుల్లో ఆ పని పూర్తి చేయగలడు.

- A. 11
- B. 8
- C. 10
- D. 9 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q25 Arithmetic

వడ్డీ అర్ధ వార్షికంగా లెక్కించే విధంగా, నిషా ఏడాదికి 10% చక్రవడ్డీ చొప్పున ₹50,000 మొత్తాన్ని అనుకి ఒక సంవత్సరం ఆరు నెలలపాటు అప్పుగా ఇచ్చినచో, అను తిరిగి చెల్లించాల్సిన మొత్తం:

A. ₹58,522.25

B. ₹5,57,987.50

C. ₹58,000

D. ₹57,881.25 ✓

Q26 Arithmetic

హరీష్ అనే డీలర్ ఒక మైక్రోవేవ్ ఓవెన్‌ను ₹11,400కి కొనుగోలు చేశారు. అతను దాని ప్రకటిత ధర(మార్క్ ప్రైస్)పై 32% తగ్గింపును అనుమతించాడు మరియు అప్పటికీ 15% లాభం పొందుతాడు. మైక్రోవేవ్ ఓవెన్ యొక్క ప్రకటిత ధర(₹లో) ఎంత? (సమీప ₹కు సవరించండి)

A. 17,299

B. 19,499

C. 18,479

D. 19,279 ✓

Q27 Arithmetic

గణించండి: 41 - [36 - {48 ÷ 2 - (4 - 12 ÷ 2) ÷ 2}] .

A. 31

B. 29

C. 30 ✓

D. 32

Q28 Arithmetic

8-అంకెల సంఖ్య అయినట్టి 4345k423 ని 9 చే భాగించినప్పుడు k విలువ ఎంత?

A. 1

B. 3

C. 2 ✓

D. 0

Q29 Arithmetic

ఒక వ్యక్తి ఒక సైకిల్‌ను ₹450కి కొంటాడు, కానీ కొన్ని అత్యవసరాల కారణంగా, అతను దానిని ₹350కి విక్రయిస్తాడు. అతని నష్ట శాతాన్ని కనుగొనండి?

A. $22\frac{2}{9}\%$ ✓

B. $23\frac{2}{9}\%$

C. $21\frac{2}{9}\%$

D. $20\frac{2}{9}\%$

Q30 Arithmetic

చమురు ధరలు లీటరుకు ₹99 నుండి ₹132కి పెరిగాయని అనుకుందాం. అప్పుడు చమురు ధరల పెరుగుదల శాతం:

A. 32.5%

B. 34%

C. 32%

D. $33\frac{1}{3}\%$ ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q31 Arithmetic

ప్రకాష్ మరియు వినేష్ ఒక నిర్దిష్ట పనిని వరుసగా 15 మరియు 9 రోజుల్లో పూర్తి చేయగలరు. వారు కలిసి పని చేయడం ప్రారంభించిన 5 రోజుల తర్వాత, వినేష్ వెళ్లిపోయాడు. ప్రకాష్ మిగిలిన పనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తాడు?

A. $\frac{15}{10}$

B. $\frac{14}{11}$

C. $\frac{15}{9}$ ✓

D. $\frac{13}{9}$

Q32 Arithmetic

ఒక శంఖువు యొక్క ఎత్తు మరియు వాలు ఎత్తుల నిష్పత్తి 4 : 5 మరియు దాని ఘనపరిమాణం 12936 cm^3 అయితే, దాని వ్యాసం ఎంత అవుతుంది? ($\pi = \frac{22}{7}$ గా తీసుకోండి)

A. 42 m

B. 21 cm

C. 42 cm ✓

D. 21 m

Q33 Arithmetic

విలువను కనుగొనండి:

$$5^3 - 0^2 + \left(\frac{8}{4}\right)^2 - 6 + 6 \times 5 = \_\_\_\_\_$$

A. 154

B. 152

C. 153 ✓

D. 151

Q34 Arithmetic

$\sqrt{12.5 \times 8 \times 2.89}$ సమాసాన్ని సరళీకరించండి.

A. 17 ✓

B. 13

C. 15

D. 19

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q35 Arithmetic

$p = (0.001) + 3(0.1)(0.99) + (0.3)(98.01) + (9.9)(98.01)$ అయితే, అప్పుడు $\frac{p}{25}$ విలువని కనుగొనండి.

A. 50

B. 400

C. 40 ✓

D. 540

General Intelligence and Reasoning

35 Questions • Answer Key

Q36 General Intelligence and Reasoning

7645238 సంఖ్యలోని ప్రతి బేసి అంకెకు 1 జోడించబడి, మరియు ప్రతి సరి అంకె నుండి 2ని తీసివేస్తే, ఈ విధంగా ఏర్పడిన సంఖ్యలో అత్యధిక మరియు రెండవ అత్యల్ప అంకెల మధ్య తేడా ఏమిటి?

A. 6 ✓

B. 4

C. 5

D. 8

Q37 General Intelligence and Reasoning

P, Q, R, S, X మరియు Y ఒకే భవనంలోని ఆరు వేర్వేరు అంతస్తులలో నివసిస్తున్నారు. భవనంలోని దిగువ అంతస్తుని 1గా, దాని పై అంతస్తు 2గా అలా అన్నిటి కంటే పై అంతస్తుకు 6 గా సంఖ్యలు కేటాయించారు. R అన్నిటికన్నా పై అంతస్తులో నివసిస్తున్నాడు. R మరియు Y మధ్య కేవలం ముగ్గురు వ్యక్తులు మాత్రమే నివసిస్తున్నారు. Y క్రింద ఏదో ఒక అంతస్తులో S నివసిస్తున్నారు. X ఒక సరి సంఖ్య గల అంతస్తులో నివసిస్తున్నాడు. Q ఒక బేసి సంఖ్య గల అంతస్తులో నివసిస్తున్నాడు కానీ అది 5 కాదు. P మరియు Y మధ్య ఎంతమంది నివసిస్తున్నారు?

A. నలుగురు

B. ముగ్గురు

C. ఇద్దరు ✓

D. ఒకరు

Q38 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలో ప్రశ్న గుర్తు '?' స్థానంలో ఏమి రావాలి?

70 73 79 88 ? 115

A. 105

B. 100 ✓

C. 95

D. 90

Q39 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తి చేయడానికి ప్రశ్నార్థకాన్ని(?) కింది పదాలలో ఏది భర్తీ చేస్తుంది?

.

LBW 1 NEU −2 PHS −5 RKQ −8 ?

A. TON −9

B. TNN −9

C. TOO −11

D. TNO −11 ✓

Q40 General Intelligence and Reasoning

రాజేష్ అతని తరగతిలో మొదటి నుండి 4వ మరియు చివరి నుండి 8వ స్థానంలో వున్న ఒక బెంచీపై కూర్చున్నచో, తరగతిలో ఎన్ని బెంచీలు ఉన్నాయి?

A. 11 ✓

B. 12

C. 10

D. 9

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q41 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇచ్చిన సమాచారం సత్యమని భావిస్తూ, మనకు సాధారణంగా తెలిసిన వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నట్టు అనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ప్రకటనలను ఏది/ఏవి తార్కికంగా అనుసరిస్తుందో/స్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు:
అన్ని కత్తులు పీతలు.
అన్ని కత్తులు బ్లేడ్లు.
అన్ని కత్తులు పేపర్లు.

తీర్మానాలు:
(I) : అన్ని పీతలు పేపర్లు.
- A. ప్రకటన B మాత్రమే సరైనది.
- B. ప్రకటనలు A లేదా B రెండూ సరైనవి కావు.
- C. ప్రకటనలు A మరియు B రెండూ సరైనవే.
- D. ప్రకటన A మాత్రమే సరైనది. ✓

Q31 Arithmetic

కొంత మొత్తాన్ని సంవత్సరానికి 10% బారు వడ్డీతో పెట్టుబడి పెట్టినప్పుడు, 2 సంవత్సరాల తరువాత ₹4560 అయినచో, 2 సంవత్సరాలలో అదే వడ్డీ రేటుతో అదే మొత్తంపై బారు వడ్డీ (₹ లో) ఎంత?

- A. 1520
- B. 760 ✓
- C. 3040
- D. 380

Q32 Arithmetic

36 g/cm^3 సాంద్రత కలిగిన ఒక లోహంతో ఒక బోలు గోళాకార పెంకు తయారు చేయబడింది. దీని అంతర్గత మరియు బాహ్య వ్యాసార్ధాలు వరుసగా 1 cm మరియు 2 cm. పెంకు యొక్క బరువు (kg లలో) ఎంత?

($\pi = \frac{22}{7}$ గా ఉపయోగించండి)

- A. 2.38
- B. 1.944
- C. 1.056 ✓
- D. 2.57

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q33 Arithmetic

అంజనీ ఒక నిర్దిష్ట పనిని 30 రోజుల్లో చేయగలదు. అంజనీ మరియు ఖుష్బు కలిసి అదే పనిని 24 రోజుల్లో చేయగలరు మరియు అంజని, ఖుష్బు మరియు సుస్మిత కలిసి అదే పనిని 12 రోజుల్లో చేయగలరు. అంజనీ మరియు సుస్మిత అదే పనిని ఎన్ని రోజుల్లో చేయగలరు?

A. $\frac{38}{5}$

B. $\frac{47}{4}$

C. $\frac{40}{3}$ ✓

D. $\frac{49}{3}$

Q34 Arithmetic

అలీస్ ఒక పనిని 18 రోజుల్లో పూర్తి చేయగలదు, బాబ్ అదే పనిని 24 రోజుల్లో పూర్తి చేయగలడు. వారు కలిసి పనిచేస్తే, ఆ పనిని పూర్తి చేయడానికి వారికి ఎంత సమయం పడుతుంది?

A. 10 రోజులు

B. $10\frac{2}{7}$ ✓

C. 8 రోజులు

D. $9\frac{3}{5}$

Q35 Arithmetic

$$\frac{2x-1}{2x+3}$$

A. $\frac{11}{13}$

B. $\frac{11}{16}$

C. $\frac{11}{15}$ ✓

D. $\frac{11}{14}$

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q36 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'MINE' ని '3591'గా మరియు 'IRKS' ని '2436'గా కోడ్ చేశారు. ఇచ్చిన కోడ్ భాషలో 'I' యొక్క కోడ్ ఏమిటి?

A. 2
B. 5
C. 6
D. 3 ✓

Q37 General Intelligence and Reasoning

ఏడుగురు స్నేహితులు Q, R, S, T, W, X మరియు Y లు బల్ల కేంద్రానికి అభిముఖంగా ఒక గుండ్రటి బల్ల చుట్టూ కూర్చున్నారు. ఒక వ్యక్తి మాత్రమే Q మరియు W మధ్య కూర్చుంటాడు. Q అనే వ్యక్తి X కి తక్షణమే కుడి వైపున కూర్చుంటాడు. Y అనే వ్యక్తి W కి తక్షణమే ఎడమ వైపున కూర్చుంటాడు. R మాత్రమే Q మరియు T మధ్య కూర్చుంటాడు. Y కి కుడి నుండి లెక్కించినప్పుడు ఎంతమంది Q మరియు Y మధ్య కూర్చుంటారు?

A. నలుగురు
B. ముగ్గురు
C. ఒకరు
D. ఇద్దరు ✓

Q38 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,
A + B అంటే 'A అనేవ్యక్తి B కి భార్య'
A <B అంటే 'A అనేవ్యక్తి B కి సోదరి'
A ! B అంటే 'A అనేవ్యక్తి B కి కుమారుడు'
A : B అంటే 'A అనేవ్యక్తి B కి తండ్రి' అని అర్థం.

పైన పేర్కొన్న దాని ఆధారంగా, 'S : M < I + L ! E' అయినచో S కి E ఏమవుతారు?

A. కుమారుడి భార్యకి సోదరి
B. కుమారుడి భార్య కి తండ్రి ✓
C. కుమారుడి భార్య కి సోదరుడు
D. కుమారుడి భార్య కి తల్లి

Q39 General Intelligence and Reasoning

క్రింది శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానాన్ని భర్తీచేసి శ్రేణిని తార్కికంగా పూర్తిచేయు అక్షర-సంఖ్యా సమూహాన్ని ఎంచుకోండి.

ASG37, OEU78, CQI119, QCW160, ?

A. EOK201 ✓
B. FOK201
C. EOK200
D. ECK201

Q40 General Intelligence and Reasoning

ఈ ప్రశ్న క్రింద ఇచ్చిన ఐదు మూడంకెల సంఖ్యల ఆధారంగా ఉంటుంది.

(ఎడమ) 372 196 388 198 329 (కుడి)

(ఉదాహరణ- 697 – మొదటి అంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
(గమనిక - పరిక్రియలన్నీ ఎడమ నుండి కుడికి చేయవలసి ఉంటుంది.)

గరిష్ట సంఖ్యలోని రెండవ అంకెను కనిష్ట సంఖ్యలోని రెండవ అంకెకు కలిపితే ఫలితం ఏమిటి?

A. 17 ✓
B. 16
C. 15
D. 18

Q41 General Intelligence and Reasoning

క్రింది సంఖ్యా సమితుల మధ్య గల సంబంధం లాంటి సంబంధం గల సంఖ్యా సమితిని ఎంచుకోండి

(గమనిక: సంఖ్యలను వాటి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై గణిత పరిక్రియలు చేయాలి. ఉదా. 13 – 13 కి కలపడం/ నుంచి తీసివేయడం/తో గుణించడం వంటి పరిక్రియలను 13 పై చేయవచ్చు కానీ 13ని 1 మరియు 3గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై గణిత పరిక్రియలు చేయడం అనుమతించబడదు.)

(13, 27, 41)
(44, 31, 18)

A. (21, 25, 28)
B. (15, 13, 14)
C. (18 ,16, 14) ✓
D. (19, 24, 21)

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q42 General Intelligence and Reasoning

ఈ ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఐదు మూడంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.

(ఎడమ) 430 284 491 231 487 (కుడి)

(ఉదాహరణ: 697 – మొదటిఅంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
(గమనిక: పరిక్రియలన్నీ ఎడమ నుంచి కుడి వైపునకు చేయాలి)

గరిష్ట సంఖ్యలోని రెండవ అంకెను కనిష్ట సంఖ్యలోని రెండవ అంకెకు కలిపితే ఫలితం ఏమిటి?

A. 6
B. 12 ✓
C. 9
D. 7

Q43 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షరాల-సమూహ జతలలో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉంటాయి మరియు తద్వారా ఒక సమూహాన్ని ఏర్పరుస్తాయి. ఏ అక్షర-సమూహ జత ఆ సమూహానికి చెందదు?
(గమనిక: భిన్నంగా ఉండే పదం హల్లులు/అచ్చుల సంఖ్య లేదా అక్షర సమూహంలో వాటి స్థానం ఆధారంగా కాదు.)

A. VAF
B. INS
C. LQV
D. DJN ✓

Q44 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తి చేయడానికి ఈ క్రింది అక్షర-సంఖ్యా సమూహాలలో ప్రశ్న గుర్తు (?) స్థానంలో ఏది భర్తీ చేస్తుంది?

VRL 21, BXR 32, HDX 43, NJD 54, TPJ 65, ?

A. ZVP 76 ✓
B. IVP 76
C. ZXP 76
D. ZVP 75

Q45 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇవ్వబడిన సమాచారం నిజమని భావించి, సాధారణంగా తెలిసిన వాస్తవాలతో విభేదిస్తున్నట్లు కనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ఏది(వి) ప్రకటనలను తార్కికంగా అనుసరిస్తుందో (స్తాయో) నిర్ణయించండి.

ప్రకటనలు:
అన్ని వ్యాన్లు యుటిలిటీలు.
అన్ని ట్రక్కులు యుటిలిటీలు.

తీర్మానాలు:
(I) కొన్ని వ్యాన్లు ట్రక్కులు.
(II) కొన్ని యుటిలిటీలు ట్రక్కులు.

A. తీర్మానం (I) లేదా (II) ఏదీ అనుసరించదు.
B. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది.
C. తీర్మానాలు (I) మరియు (II) రెండూ అనుసరిస్తాయి.
D. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది. ✓

Q46 General Intelligence and Reasoning

క్రింది శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానాన్ని భర్తీచేసి శ్రేణిని తార్కికంగా పూర్తిచేయు అక్షర-సంఖ్యా సమూహాన్ని ఎంచుకోండి.

UUU4, QQQ4, MMM4, III4, ?

A. GGG4
B. EEE4 ✓
C. FFF4
D. HHH4

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q47 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,

A + B అంటే 'A అనే వ్యక్తి B కి తల్లి'

A − B అంటే 'A అనే వ్యక్తి B కి తండ్రి'

A X B అంటే 'A అనే వ్యక్తి B కి సోదరి'

A / B అంటే 'A అనే వ్యక్తి B కి సోదరుడు'

A > B అంటే 'A అనే వ్యక్తి B కి భర్త'

A * B అంటే 'A అనే వ్యక్తి B యొక్క భార్య'

M − N + T X B > K అయితే M అనే వ్యక్తి B కి ఏమవుతారు?

A. తల్లికి తండ్రి ✓

B. తండ్రికి సోదరి

C. సోదరి

D. తల్లి

Q48 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. సాధారణంగా తెలిసిన వాస్తవాలతో విభేదిస్తున్నట్లు అనిపించినప్పటికీ, ప్రకటనలలో ఇవ్వబడిన సమాచారం నిజమని భావిస్తూ, ఇచ్చిన తీర్మానాలలో ఏది/వి తార్కికంగా ప్రకటన(ల)ను అనుసరిస్తుందో/స్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు:
అన్ని బల్లలూ పడకలు.
కొన్ని బల్లలు దిండ్లు.
అన్ని దిండ్లు పరదాలు.

తీర్మానాలు:
(I) కొన్ని పరదాలు బల్లలు.
(II) కొన్ని దిండ్లు పడకలు.

A. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది.

B. (I) మరియు (II) రెండు తీర్మానాలూ అనుసరిస్తాయి. ✓

C. తీర్మానం (I) కానీ లేదా తీర్మానం (II) కానీ ఏదీ అనుసరించదు.

D. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది.

Q49 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'ROSE' ని '2673'గా మరియు 'HERO' ని '7136'గా కోడ్ చేయబడింది. ఇచ్చిన కోడ్ భాషలో 'H' యొక్క కోడ్ ఏమిటి?

A. 7

B. 3

C. 6

D. 1 ✓

Q50 General Intelligence and Reasoning

మొత్తం 43 మంది వ్యక్తులు ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో నిలబడి ఉన్నారు. మునీర్ కుడివైపు చివర నుండి 11వ స్థానంలో ఉండగా, దిలీప్ ఎడమవైపు చివర నుండి 24వ స్థానంలో ఉన్నాడు. మునీర్ మరియు దిలీప్ మధ్య ఎంతమంది ఉన్నారు?

A. 5

B. 8 ✓

C. 7

D. 6

Q51 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'WITH' ను '7894' అని మరియు 'THIN' ను '8745' అని కోడ్ చేసినచో, ఇచ్చిన భాషలో 'W' కి కోడ్ ఏమిటి?

A. 9 ✓

B. 4

C. 8

D. 7

Q52 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

9 15 23 33 45 ?

A. 60

B. 57

C. 59 ✓

D. 58

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q53 General Intelligence and Reasoning

ఈ ప్రశ్న క్రింద ఇచ్చిన ఐదు మూడంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.

(ఎడమ) 241 341 735 672 457 (కుడి)

(ఉదాహరణ: 697 – మొదటిఅంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
(గమనిక: పరిక్రియలన్నీ ఎడమ నుంచి కుడి వైపుకు చేయాలి)

సంఖ్యలన్నింటినీ ఆరోహణ క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని సంఖ్యల స్థానం(లు) మారకుండా ఉంటుంది?

A. 1
B. 4
C. 2
D. 3 ✓

Q54 General Intelligence and Reasoning

క్రింద ఇచ్చిన రెండు జతలు అనుసరించు అదే నమూనాను అనుసరించే జతను ఎంచుకోండి. రెండు జతలూ ఒకే నమూనాను అనుసరిస్తాయి.

BNM - CMN
EFT - FEU

A. SWE - TVF ✓
B. UIO - VJP
C. LIN - MNO
D. WER - XFT

Q55 General Intelligence and Reasoning

'+' మరియు '–' లను పరస్పరం మార్చబడి, '×' మరియు '÷' పరస్పరం మార్చినట్లైతే, దిగువ సమీకరణంలో ప్రశ్న గుర్తు (?) స్థానంలో ఏమి వస్తుంది?
200 × 5 ÷ 14 – 41 + 18 = ?

A. 583 ✓
B. 609
C. 612
D. 590

Q56 General Intelligence and Reasoning

రోనక్ బిందువు A నుండి ప్రారంభమై ఉత్తరం వైపు 5 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడివైపు తిరిగి 6 km డ్రైవ్ చేసి మళ్ళీ కుడివైపు తిరిగి 9 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడివైపు తిరిగి 11 km డ్రైవ్ చేసి, చివరిగా మరో కుడి మలుపు తిరిగి 4 km డ్రైవ్ చేసి బిందువు P వద్ద ఆగుతాడు. బిందువు A ని మళ్ళీ చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశ వైపు డ్రైవ్ చేయాలి? (పేర్కొనకపోతే తప్ప అన్ని మలుపులు 90° మలుపులు మాత్రమే.)

A. తూర్పు వైపు 5 km ✓
B. తూర్పు వైపు 4 km
C. పశ్చిమం వైపు 4 km
D. పశ్చిమం వైపు 5 km

Q57 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇవ్వబడిన సమాచారం నిజమని భావించి, సాధారణంగా తెలిసిన వాస్తవాలతో విభేదిస్తున్నట్లు కనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ఏది(వి) ప్రకటనలను తార్కికంగా అనుసరిస్తుందో (స్తాయో) నిర్ణయించండి.

ప్రకటనలు:
టోపీలు అన్నీ గులాబీలు.
కొన్ని పానీయాలు టోపీలు.

తీర్మానాలు:
(I) పానీయాలు అన్నీ గులాబీలు.
(II) కొన్ని గులాబీలు పానీయాలు.

A. తీర్మానం (I) లేదా (II) ఏదీ అనుసరించదు.
B. తీర్మానాలు (I) మరియు (II) రెండూ అనుసరిస్తాయి.
C. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది.
D. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది. ✓

Q58 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలోని ప్రశ్న గుర్తు (?) స్థానంలో ఏమి వస్తుంది?

13 138 263 327 391 418 ?

A. 463
B. 434
C. 427
D. 445 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q59 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

6 10 18 30 46 ?

A. 66 ✓

B. 64

C. 65

D. 63

Q60 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా ఒక నిర్దిష్ట మార్గంలో AYOL అనేది ONEC కి సంబంధించినది. అదే విధంగా, EGAB అనేది SVQS కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించినచో ఇచ్చిన ఐచ్చికాలలో UZWA అనేది దేనికి సంబంధించినది?

A. IOMR ✓

B. MIOR

C. IORM

D. MORI

Q61 General Intelligence and Reasoning

కింది సమాసంలో, అన్ని '1'లు మరియు '2'లను పరస్పరం మార్చిన తర్వాత లెక్కించబడే తుది విలువ ఎంత?

4 + 2 − 1 + 1 − 2 − 1 + 3 − 4 + 2 + 1 − 6

A. −4

B. −2 ✓

C. 1

D. 7

Q62 General Intelligence and Reasoning

'−' మరియు '×' సంకేతాలను పరస్పరం మార్చినట్లైతే, కింది సమాసం విలువ ఎంత అవుతుంది?

18 × 2 + 5 − 9 ÷ 3 × 2 − 6 = ?

A. 23

B. 8

C. 19 ✓

D. 12

Q63 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట పద్ధతిలో 5P అనేది అనేది 4O కి సంబంధించినది. అదేవిధంగా, 3N అనేది 2M కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి 1L అనేది క్రింది వాటిలో దేనికి సంబంధించినది?

A. 2K

B. 0J

C. 1K

D. 0K ✓

Q64 General Intelligence and Reasoning

H, A, T, B, O, R, మరియు D లు కేంద్రాభిముఖంగా ఒక వృత్తాకార టేబుల్ చుట్టూ కూర్చున్నారు. A కి తక్షణమే కుడి వైపున D కూర్చున్నాడు. A కి ఎడమ వైపున రెండవ స్థానంలో T కూర్చున్నారు. T కి ఎడమ వైపున మూడవ స్థానంలో O కూర్చున్నారు. O మరియు B మధ్య ఒకే ఒక్క వ్యక్తి కూర్చున్నారు. T కి తక్షణమే ఎడమ వైపున ఎవరు కూర్చున్నారు?

A. B ✓

B. H

C. R

D. O

Q65 General Intelligence and Reasoning

ఉత్తరాభిముఖంగా ఉన్న వరుసలో 17 మంది విద్యార్థులు నిలబడి ఉన్నారు, గియాన్షి ఎడమ వైపు నుండి 9వ స్థానంలో ఉన్నారు. గియాన్షికి కుడివైపున యురి 5వ స్థానంలో ఉంటే, వరసకి కుడివైపు నుండి యురి స్థానం ఏమిటి?

A. 4

B. 2

C. 3 ✓

D. 1

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q66 General Intelligence and Reasoning

రోహిత్ బిందువు A నుండి ప్రారంభమై తూర్పు వైపు 9 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడివైపు తిరిగి 6 km డ్రైవ్ చేసి, ఎడమవైపు తిరిగి 7 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడివైపు తిరిగి 3 km డ్రైవ్ చేసి, చివరిగా మరో కుడివైపు మలుపు తిరిగి 16 km డ్రైవ్ చేసి బిందువు P వద్ద ఆగుతాడు. బిందువు A ని మళ్ళీ చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశ వైపు డ్రైవ్ చేయాలి? (పేర్కొనకపోతే తప్ప అన్ని మలుపులు 90° మలుపులు మాత్రమే.)

A. పశ్చిమం వైపు 8 km

B. తూర్పు వైపు 8 km

C. దక్షిణం వైపు 9 km

D. ఉత్తరం వైపు 9 km ✓

Q67 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహాలలో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకేలా ఉండి, ఒక సమూహంగా ఏర్పడుతాయి. ఆ సమూహానికి చెందని అక్షర సమూహం ఏది ?

(గమనిక: భిన్నంగా ఉండే పదం దాని అక్షర సమూహంలోని హల్లులు/అచ్చుల సంఖ్య లేదా వాటి స్థానాలపై ఆధారపడదు.)

A. GNY ✓

B. ELS

C. AHO

D. TAH

Q68 General Intelligence and Reasoning

L, M, N, O, P, Q, మరియు Rలు కేంద్రాభిముఖంగా ఒక వృత్తాకార బల్ల చుట్టూ కూర్చున్నారు. P కి కుడి వైపు నుండి లెక్కించినప్పుడు P మరియు O మధ్య ఒక్కరు మాత్రమే కూర్చున్నారు. O మరియు Nల మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చుంటాడు. P మరియు Qల మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చుంటాడు. R మరియు N మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చుంటారు. L మరియు Qల మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చుంటాడు. Mకి కుడి వైపున మూడవ స్థానంలో ఎవరు కూర్చున్నారు?

A. R

B. L


C. O ✓

D. N

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q69 General Intelligence and Reasoning



A. 

B. 

C. 

D.  ✓

Q70 General Intelligence and Reasoning



A.  ✓

B. 

C. 

D. 

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q71 General Awareness

ఈ క్రింది వాటిల్లో గ్రామీణాభివృద్ధి వ్యూహాల రకాలు ఏమిటి?

1. వనరుల సమిష్టీకరణ ఆధారంగా వ్యూహం
2. నియంత్రిత పెట్టుబడిదారీ దృక్పథం ఆధారంగా వ్యూహం
3. రైతు వ్యవసాయ దృక్పథం ఆధారంగా వ్యూహం

A. 2 మరియు 3 మాత్రమే
B. 1, 2 మరియు 3 ✓
C. 1 మరియు 2 మాత్రమే
D. 1 మరియు 3 మాత్రమే

Q72 General Awareness

కార్నోట్ ఇంజిన్ సామర్థ్యాన్ని దీని ద్వారా పెంచవచ్చు:

A. సింక్ ఉష్ణోగ్రత పెంచడం ద్వారా
B. కార్యకారి పదార్థం మొత్తాన్ని పెంచడం ద్వారా
C. సింక్ ఉష్ణోగ్రత తగ్గించడం ద్వారా ✓
D. కార్యకారి పదార్థం మొత్తాన్ని తగ్గించడం ద్వారా

Q73 General Awareness

అక్టోబర్ 2024లో, కేంద్ర మంత్రివర్గం ఎన్ని భాషలకు 'శాస్త్రీయ భాష' హోదా ఇవ్వడానికి ఆమోదం తెలిపింది?

A. 7
B. 5 ✓
C. 3
D. 9

Q74 General Awareness

డామన్ మరియు గోవా మధ్య తీరప్రాంత స్ట్రిప్‌ను _____ అంటారు.

A. మలబార్ తీరం
B. కర్ణాటక తీరం
C. కొంకణ్ తీరం ✓
D. కోరమాండల్ తీరం

Q75 General Awareness

రెండవ పంచవర్ష ప్రణాళిక వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించడంపై ఏ ఆర్థికవేత్త ఆలోచనలు బలమైన ప్రభావాన్ని చూపాయి?

A. PC మహలనోబిస్ ✓
B. అమర్త్య సేన్
C. మన్మోహన్ సింగ్
D. జగదీష్ భగవతి

Q76 General Awareness

రాజకీయ మార్పుల కారణంగా ఏ పంచవర్ష ప్రణాళిక తరచుగా 'రోలింగ్ ప్లాన్' భావనతో సంబంధం కలిగి ఉంటుంది?

A. ఎనిమిదవ ప్రణాళిక
B. ఐదవ ప్రణాళిక ✓
C. ఆరవ ప్రణాళిక
D. నాల్గవ ప్రణాళిక

Q77 General Awareness

2022-23 కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ, కేంద్ర ఆర్థిక మంత్రి జాతీయ రోప్‌వేల అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రకటించారు. దీనిని _____ అని పిలుస్తారు.

A. పరిక్రమాల
B. విశ్వమాల
C. దర్శనమాల
D. పర్వతమాల ✓

Q78 General Awareness

భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారం _____కి ఉంది.

A. భారత ఎన్నికల సంఘం
B. భారత రాష్ట్రపతి
C. భారత పార్లమెంటు ✓
D. భారత ప్రధాని

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q79 General Awareness

షెడ్యూల్డ్ ప్రాంతాలు మరియు షెడ్యూల్డ్ తెగల పరిపాలన మరియు నియంత్రణ కొరకు ప్రొవిజన్(నిబంధన) క్రింది ఏ షెడ్యూల్‌లో పేర్కొనబడింది?

A. ఆరవ షెడ్యూల్, భాగం B

B. ఆరవ షెడ్యూల్, భాగం A

C. ఐదవ షెడ్యూల్, భాగం B

D. ఐదవ షెడ్యూల్, భాగం A ✓

Q80 General Awareness

భారత రాజ్యాంగంలోని క్రింది ఏ భాగాలు కేంద్రపాలిత ప్రాంతాల గురించి 239 నుండి 241 వరకు అధికారణాలను కలిగి ఉన్నాయి?

A. భాగం VII

B. భాగం IX

C. భాగం VIII ✓

D. భాగం X

Q81 General Awareness

'పిల్లలందరికీ 6 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు బాల్య సంరక్షణ మరియు విద్యను అందించడం' భారత రాజ్యాంగంలోని ఏ విభాగానికి (సెక్షన్) చెందినది?

A. చట్టపరమైన బాధ్యతలు

B. రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు ✓

C. ప్రాథమిక హక్కులు

D. ప్రాథమిక విధులు

Q82 General Awareness

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలో ఉన్న అజంతా, క్రింది బౌద్ధ వాస్తుశిల్పానికి సంబంధించిన స్మారకకట్టడాలలో దేనికి ప్రసిద్ధి చెందింది?

A. గుహలు ✓

B. స్తంభాలు

C. విహారాలు

D. స్తూపాలు

Q83 General Awareness

RBI బులెటిన్‌లోని 'స్టేట్ ఆఫ్ ఎకానమీ' నివేదిక ప్రకారం, H1 FY25లో స్థూల FDI ప్రవాహంలో ఎంత భాగం సింగపూర్, మారిషస్, UAE, నెదర్లాండ్స్ మరియు US నుండి వచ్చింది?

A. మూడింట ఒక వంతు

B. మూడింట రెండు వంతులు

C. సగం

D. నాలుగింట మూడు వంతులు ✓

Q84 General Awareness

70వ జాతీయ చలనచిత్ర పురస్కారం 2024లో ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా అవార్డును గెలుచుకున్న కన్నడ చిత్రం 'కాంతార' దర్శకుడు ఎవరు?

A. రిషబ్ శెట్టి ✓

B. రక్షిత్ శెట్టి

C. రాజ్ బి శెట్టి

D. రోహిత్ శెట్టి

Q85 General Awareness

_____ సంవత్సరంలో జరిగిన నాల్గవ సార్వత్రిక ఎన్నికల ఫలితంగా భారతదేశంలో రాజకీయ ముఖచిత్రం మౌలికంగా మారిపోయింది.

A. 1961

B. 1972

C. 1977

D. 1967 ✓

Q86 General Awareness

ఈ క్రింది వాటిల్లో బాయిలర్ చట్టం, 2024 యొక్క ప్రాథమిక లక్ష్యం ఏది?

A. పరిశ్రమల్లో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం

B. బాయిలర్ తయారీకి సబ్సిడీలు అందించడం

C. బాయిలర్ల ఎగుమతిని పెంచడం

D. బాయిలర్ కార్యకలాపాలకు కఠినమైన భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చెయ్యడం ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q87 General Awareness

FY25 Q2 లో HDFC బ్యాంకు నికర లాభం ప్రతీ సంవత్సరం (Y-o-Y) ఎంత శాతం పెరిగింది?

A. 4%

B. 10%

C. 5.3% ✓

D. 15%

Q88 General Awareness

ఎంటర్‌ప్రైజ్ AI కోసం NVIDIA AI స్టాక్‌ని ఉపయోగించి అక్టోబర్ 2024లో Topaz Banking SLM మరియు Topaz ITOpsSLMలను ప్రారంభించిన సంస్థ ఏది?

A. విప్రో

B. ఇన్ఫోసిస్ ✓

C. టెక్ మహీంద్రా

D. ఎంఫసిస్ లిమిటెడ్

Q89 General Awareness

క్రింది వాటిలో, భారతదేశంలో గ్రామీణ ఉపాధి కోసం ఉద్దేశ్యించబడ్డ ప్రభుత్వ పథకం ఏది?

A. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) ✓

B. స్కిల్ ఇండియా

C. స్వచ్ఛ భారత్ మిషన్

D. ఆయుష్మాన్ భారత్

Q90 General Awareness

జూన్ 2024లో, ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో ఉన్న ఖలుబార్ యుద్ధ స్మారక చిహ్నాన్ని పర్యాటకుల కోసం భారత సైన్యం తెరిచింది?

A. గోవా

B. లడఖ్ ✓

C. జమ్మూ మరియు కాశ్మీర్

D. ఉత్తరాఖండ్

Q91 General Awareness

కింది వాటిలో ఏ రకమైన పరిశ్రమలకు జంషెడ్‌పుర్ అనువైన ప్రదేశం?

A. కాటన్ వస్త్ర పరిశ్రమ

B. ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ ✓

C. కాగితం మరియు గుజ్జు పరిశ్రమ

D. పాడి పరిశ్రమ

Q92 General Awareness

షెడ్యూల్డ్ కులాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలకు సంబంధించిన అన్ని విషయాలను దర్యాప్తు చేసే రాజ్యాంగ అధికారం ఏ సంస్థకు ఉంది?

A. జాతీయ మానవ హక్కుల కమిషన్

B. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ ✓

C. మైనారిటీల జాతీయ కమిషన్

D. భారత ఎన్నికల సంఘం

Q93 General Awareness

2024 బడ్జెట్ ప్రకారం జాతీయ పెన్షన్ పథకం (NPS) ద్వారా ఉద్యోగుల సామాజిక భద్రతకు ప్రయోజనం చేకూర్చడానికి 2024 బడ్జెట్‌లో క్రింది మార్పుల్లో ఏది ప్రతిపాదించబడింది?

A. యజమాని వాటాని 10% నుండి 14% కి పెంచడం ✓

B. ఉద్యోగి వాటాని 14% నుండి 10% కి తగ్గించడం

C. ఉద్యోగి వాటాని 10% నుండి 14% కి పెంచడం

D. యజమాని వాటాని 14% నుండి 10% కి తగ్గించడం

Q94 General Awareness

1857 భారతీయ తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ వారు ఇలా ప్రతిస్పందించారు:

A. సైన్యంలో సమాజం, కులం, తెగ మరియు ప్రాంతీయ విధేయతలు ప్రోత్సహించబడ్డాయి ✓

B. భారతదేశానికి వెంటనే స్వయం పాలన మంజూరు చేయబడింది

C. భారతీయ రైతులకు ఆర్థిక సహాయం అందించబడింది

D. అన్ని రాచరిక రాష్ట్రాలు బ్రిటిష్ పాలనలో విలీనం చేయబడ్డాయి

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q95 General Awareness

భారతదేశంలో, డ్రైల్యాండ్ ఫార్మింగ్(పొడిభూమి వ్యవసాయం) ప్రధానంగా క్రింది ఏ వార్షిక వర్షపాత స్థాయిలు ఉన్న ప్రాంతాల్లో ఆచరించబడుతుంది?

A. 90 మరియు 120 cm మధ్య

B. 75 cm కంటే తక్కువ ✓

C. 120 cm కంటే ఎక్కువ

D. 4.
75 మరియు 90 cm మధ్య

Q96 General Awareness

పారిస్ 2024 ఒలింపిక్స్‌లో క్రింది వాటిలో ఏ దేశం అత్యధిక పతకాలు గెలుచుకుంది?

A. ఫ్రాన్స్

B. యుఎస్ఎ ✓

C. గ్రేట్ బ్రిటన్

D. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా

Q97 General Awareness

వ్యవసాయం మరియు సహజ వనరుల వెలికితీతలో ఏ రంగం ప్రధానంగా పాల్గొంటుంది?

A. చతుర్థక

B. ద్వితీయ

C. తృతీయ

D. ప్రాథమిక ✓

Q98 General Awareness

తుజుక్-ఇ-బాబురి(Tuzuk-i-Baburi) ఏ భాషలో వ్రాయబడింది?

A. హిందీ

B. టర్కిష్ ✓

C. సంస్కృతం

D. ఉర్దు

Q99 General Awareness

ఒక కణం గతి శక్తి క్రింది వాటిల్లో దేనిపై ఆధారపడి ఉంటుంది?

A. కణం యొక్క ద్రవ్యరాశి మాత్రమే

B. కణం ద్రవ్యరాశి మరియు గమనవేగం రెండింటిపై ✓

C. కణం యొక్క ద్రవ్యరాశి మరియు త్వరణం రెండింటిపై

D. కణం యొక్క గమనవేగం మాత్రమే

Q100 General Awareness

బాబర్ దాడి చేసినప్పుడు ఢిల్లీ యొక్క పాలకుడు ఎవరు?

A. దౌలత్ ఖాన్ లోడి

B. ఇబ్రహీం లోడి ✓

C. మహమూద్ లోడి

D. సికందర్ లోడీ

Q101 General Awareness

2024 అక్టోబర్‌లో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (AI-COEలు) (ఆరోగ్యం, వ్యవసాయం మరియు సుస్థిరమైన నగరాలపై దృష్టి సారించేవి) స్థాపనను ప్రకటించారు?

A. ఐదు

B. రెండు

C. ఏడు

D. మూడు ✓

Q102 General Awareness

అక్టోబర్ 2024 నాటికి, అత్యధికంగా ₹2.10 లక్షల కోట్ల GST సేకరణ _____లో నమోదైంది.

A. జూలై 2024

B. ఏప్రిల్ 2024 ✓

C. అక్టోబర్ 2024

D. ఆగస్టు 2024

Q103 General Awareness

శీతాకాలపు నెలల్లో, మధ్య ఆసియా నుండి వీచే పొడి ఖండాంతర గాలులు ప్రధానంగా భారతదేశంలోని ఏ ప్రాంతంపై వాణిజ్య గాలులతో కలుస్తాయి?

A. తూర్పు భారతదేశం

B. ఈశాన్య భారతదేశం

C. దక్షిణ భారతదేశం

D. వాయువ్య భారతదేశం ✓

Q104 General Awareness

1857 తిరుగుబాటు సమయంలో జగదీష్ పూర్ రాజు ఎవరు?

A. కున్వర్ సింగ్ ✓

B. తాంతియా తోపే

C. హుకుమ్ సింగ్

D. బహదూర్ షా జాఫర్

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q105 General Awareness

2024 నాటికి భారతదేశంలో డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ ఉపయోగించి చేసే కాంటాక్ట్‌లెస్ పేమెంట్ ట్రాంజాక్షన్ కి గరిష్ట పరిమితి ఎంత?

A. ₹10,000

B. ₹5,000 ✓

C. ₹500

D. ₹1,000

Q106 General Awareness

ఒక ఆదర్శ వాయు వ్యవస్థను పరిగణించండి. స్థిరమైన పీడనం వద్ద సంభవించే ఉష్ణమోచక చర్యకు సంబంధించి, ఎంథాల్పీ ఎలా మారుతుంది?

A. మార్గంపై ఆధారపడి ఉంటుంది

B. ఋణాత్మకం ✓

C. ధనాత్మకం

D. సున్నా

Q107 General Awareness

భారత వైస్రాయ్‌గా ఎవరి పదవీకాలంలో భారత జాతీయ కాంగ్రెస్ మొదటి సమావేశం జరిగింది?

A. లార్డ్ డఫెరిన్ ✓

B. లార్డ్ కర్జన్

C. లార్డ్ లిట్టన్

D. లార్డ్ రిపన్

Q108 General Awareness

2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ పట్టణ జనాభా శాతం ఎంత?

A. 31.16% ✓

B. 25.16%

C. 35.16%

D. 41.16%

Q109 General Awareness

ఈ క్రింది ప్రకటనలను జాగ్రత్తగా చదవండి మరియు వాటి ఖచ్చితత్వానికి సంబంధించి సరైన ఎంపికను ఎంచుకోండి.

ప్రకటన I: 'ప్రాజెక్ట్ టైగర్' అనేది పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం (CSS).
ప్రకటన II: నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (NTCA) వన్యప్రాణుల (రక్షణ) చట్టం 1972 పరిధిలో దేశంలో పులుల సంరక్షణను బలోపేతం చేసే తన బాధ్యతను నెరవేరుస్తోంది.

A. ప్రకటన I మరియు ప్రకటన II రెండూ సరికానివే.

B. ప్రకటన I సరికానిది, అయితే ప్రకటన II సరైనది.

C. ప్రకటన I మరియు ప్రకటన II రెండూ సరైనవే. ✓

D. ప్రకటన I సరైనది, అయితే ప్రకటనII సరికానిది.

Q110 General Awareness

రెండు H^+ అయాన్ల ఆవేశము _____.

A. 1. $+3.2 \times 10^{-19}$ C ✓

B. 2. $+3.2 \times 10^{-10}$ C

C. 3. $+ 1.6 \times 10^{-19}$ C

D. 4. -1.6×10^{-19} C

Q111 General Awareness

IBSF ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ 2024 ఎక్కడ జరిగింది?

A. అబుదాబి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

B. దోహా, ఖతార్ ✓

C. డమాస్కస్, సిరియా

D. అమ్మాన్, జోర్డాన్

Q112 General Awareness

1857 తిరుగుబాటులో ఓడిపోయిన నానా సాహెబ్ క్రింది వాటిలో ఏ దేశానికి పారిపోయాడు?

A. శ్రీ లంక

B. చైనా

C. బర్మా

D. నేపాల్ ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q113 General Awareness

లోక్ అదాలత్ ఎవరితో కూడి ఉంటుంది?

A. లోక్ అదాలత్ లో న్యాయ అధికారి మాత్రమే ఉంటారు.

B. లోక్ అదాలత్ లో ఒక న్యాయ అధికారి, ఒక న్యాయవాది మరియు ఒక సామాజిక కార్యకర్త ఉంటారు. ✓

C. లోక్ అదాలత్ ఒక న్యాయమూర్తి, న్యాయ నిపుణుల బృందంని కలిగి ఉంటుంది.

D. ఒక లోక్ అదాలత్ లో ఒక న్యాయ అధికారి, ఇద్దరు న్యాయవాదులు ఉంటారు.

Q114 General Awareness

ఏటా డిసెంబర్ లోని ఏ తేదీలలో, ఒడిశా రాష్ట్రంలో అతిపెద్ద, గొప్ప నృత్య ఉత్సవాలను చూడడానికి కోణార్క్ పర్యాటకులు, కళా ప్రోత్సాహకులు అధికంగా రావడాన్ని చూడవచ్చు?

A. 10 నుండి 15 వరకు

B. 1 నుండి 5 వరకు ✓

C. 15 నుండి 20 వరకు

D. 6 నుండి 10 వరకు

Q115 General Awareness

జూలై 2024లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో జరిగిన అంతర్జాతీయ శాండ్ స్కల్ప్చర్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డెన్ శాండ్ మాస్టర్ అవార్డును గెలుచుకున్న భారతీయ శాండ్ కళాకారుడు ఎవరు?

A. సుదర్శన్ పట్నాయక్ ✓

B. మానస్ కుమార్ సాహూ

C. రజత్ కుమార్

D. మనీషా స్వర్ణకర్

Q116 General Awareness

దక్కన్ పీఠభూమి ఎక్కువగా వీటితో కూడి ఉంటుంది:

A. ప్యూమైస్ మరియు ఎర్ర నేల

B. గ్రానైట్ మరియు బసాల్ట్

C. ఒండ్రు నేల

D. సున్నపురాయి మరియు ఇసుకరాయి ✓

Q117 General Awareness

భారతదేశంలో గుర్తింపు పొందిన భాషల జాబితాను కలిగివున్న భారత రాజ్యాంగపు షెడ్యూల్ ఏది?

A. పదకొండవ షెడ్యూల్

B. పదవ షెడ్యూల్

C. తొమ్మిదవ షెడ్యూల్

D. ఎనిమిదవ షెడ్యూల్ ✓

Q118 General Awareness

_____ నృత్యానికి ఆయన అందించిన సేవలకుగాను విజయ్ కుమార్.ఎన్ సంగీతనాటక అకాడమీ యువ పురస్కార్ (2008) తో సత్కరించబడ్డారు .

A. కథాకళి ✓

B. ఒడిస్సీ

C. కథక్

D. భరతనాట్యం

Q119 General Awareness

విచిత్ర వీణలో, వేర్వేరు పొడవులతో ప్రధాన తంత్రులకు సమాంతరంగా మరియు క్రింది నుండి ఎన్ని సహాయక తంత్రులు(సింపథిటిక్ స్ట్రింగ్స్) ఉంటాయి?

A. 10

B. 12 ✓

C. 16

D. 14

Q120 General Awareness

నీటి విశిష్టోష్ణం సామర్థ్యం గురించి క్రింది వాటిలో ఏది సరైనది?

A. నీటి విశిష్టోష్ణం అనేది ఉష్ణోగ్రతతో కొద్దిగా మారుతుంది. ✓

B. 0°C నుండి ఉష్ణోగ్రత పెరగడంతో, అది తగ్గుతుంది.

C. నీటి విశిష్టోష్ణం అనేది 0°C నుండి 100°C వరకు ఉష్ణోగ్రత పరిధిలో స్థిరంగా ఉంటుంది.

D. 0°C నుండి ఉష్ణోగ్రత పెరగడంతో, ఇది పెరుగుతుంది.

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Arithmetic

35 Questions • Answer Key

Q1 Arithmetic

ఇద్దరు స్నేహితులు నిర్మల్ మరియు రాకేష్‌ల నెలవారీ ఆదాయాలు వరుసగా 5 : 7 నిష్పత్తిలో ఉన్నాయి మరియు ప్రతిఒక్కరూ ప్రతి నెలా ₹90000 ఆదా చేస్తారు. వారి నెలవారీ వ్యయాల నిష్పత్తి 2: 4 అయితే, నిర్మల్ నెలవారీ ఆదాయం (₹ ల్లో) కనుగొనండి.

A. 149000
B. 150000 ✓
C. 210000
D. 151000

Q2 Arithmetic

4 పురుషులు ఒక పనిని 14 రోజుల్లో పూర్తి చేయగలరు, 4 మంది మహిళలు 10 రోజుల్లో పూర్తి చేయవచ్చు. 5 మంది మహిళలు మరియు 7 మంది పురుషులు దీనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలరు?

A. 2 రోజులు
B. 3 రోజులు
C. 4 రోజులు ✓
D. 8 రోజులు

Q3 Arithmetic

77 లీటర్ల మిశ్రమంలో పాలు మరియు నీటి నిష్పత్తి 6 : 5. ఈ నిష్పత్తిని 1 : 1 గా చేయడానికి మిశ్రమానికి కలపాల్సిన నీటి పరిమాణాన్ని(లీటర్లలో) కనుగొనండి.

A. 5
B. 4
C. 17
D. 7 ✓

Q4 Arithmetic

అన్వర్ ఒక దుకాణం నుంచి Rs.1130 కి 52 పుస్తకాలను, మరో దుకాణం నుంచి Rs.925 కి 47 పుస్తకాలు కొనుగోలు చేశాడు. ఒక పుస్తకానికి అతడు చెల్లించిన సగటు ధర (Rs.లలో) ఎంత?

A. 20.76 ✓
B. 23.76
C. 21.76
D. 22.76

Q5 Arithmetic

కొంత మొత్తాన్ని, సంవత్సరానికి 10% బారువడ్డీతో పెట్టుబడి పెట్టినప్పుడు, 2 సంవత్సరాల తర్వాత ₹4080 అయినచో, 2 సంవత్సరాలలో అదే వడ్డీ రేటుతో అదే మొత్తంపై బారు వడ్డీ (₹లో) ఎంత?

A. 2720
B. 1360
C. 340
D. 680 ✓

Q6 Arithmetic

8 సంఖ్యల మొత్తం 876. వాటి సగటును కనుగొనండి.

A. 110.5
B. 109.5 ✓
C. 107.5
D. 108.5

Q7 Arithmetic

ఒక కారు మొదటి గంటలో 167 km, రెండవ గంటలో 127 km ప్రయాణిస్తుంది. మొత్తం ప్రయాణానికి కారు సగటు వేగం (km/h లో) ఎంత?

A. 146
B. 145
C. 142
D. 147 ✓

Q8 Arithmetic

(x + y) : (y + z) : (z + x) = 3 : 5 : 4 మరియు (x + y + z) = 8 అయితే, అప్పుడు z విలువ _____.

A. 8
B. 6
C. 4 ✓
D. 5

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q9 Arithmetic

వడ్డీ సాలీనా లెక్క కట్టే విధంగా, పౌల్ మూడేళ్ల పాటు 20% చక్రవడ్డీతో ₹41,375 ను ఓ ప్రైవేట్ బ్యాంకులో డిపాజిట్ చేశాడు. పౌల్ అందుకున్న మొత్తం వడ్డీ (₹ ల్లో) ఎంత?

- A. 30,121 ✓
- B. 29,291
- C. 30,512
- D. 30,212

Q10 Arithmetic

ఒక వ్యాపారి తన వస్తువులను కొనుగోలు ధర కంటే 55% ఎక్కువగా ప్రకటించి 20% తగ్గింపును ఇచ్చినచో, అతని లాభ శాతం ఎంత?

- A. 34%
- B. 24% ✓
- C. 35%
- D. 25%

Q11 Arithmetic

మొదటి 137 సరి సంఖ్యల సగటు కనుగొనండి:

- A. 137.5
- B. 139
- C. 138.5
- D. 138 ✓

Q12 Arithmetic

ఒక రసాయన శాస్త్రవేత్త ఆల్కహాల్ మరియు నీరు, ఈ రెండు ద్రావణాలను కలిగి ఉంటాడు. ద్రావణం A లో 70% ఆల్కహాల్ ఉంటుంది మరియు ద్రావణం B లో 30% ఆల్కహాల్ ఉంటుంది. 50% ఆల్కహాల్ కలిగిన ద్రావణాన్ని పొందడానికి అతను వాటిని ఏ నిష్పత్తిలో కలపాలి?

- A. 2 : 1
- B. 1 : 3
- C. 1 : 1 ✓
- D. 1 : 2

Q13 Arithmetic

ఒక బెడ్‌షీట్ 148 అంగుళాల పొడవు మరియు 104 అంగుళాల వెడల్పు కలిగి ఉన్నచో, బెడ్‌షీట్ బోర్డరుని పూర్తి చేయడానికి ఎంత లేస్ అవసరం?

- A. 480 అంగుళాలు
- B. 548 అంగుళాలు
- C. 495 అంగుళాలు
- D. 504 అంగుళాలు ✓

Q14 Arithmetic

5 తగ్గించినప్పుడు, 16, 18, 24 మరియు 26 లచే భాగించబడే అతిచిన్న సంఖ్య ____.

- A. 1879
- B. 1872
- C. 1887
- D. 1877 ✓

Q15 Arithmetic

పెట్రోల్‌పై పన్ను 5% పెరిగింది, కానీ దాని వినియోగం 5% తగ్గింది. డబ్బు వ్యయంలో పెరుగుదల లేదా తగ్గుదల:

- A. 0.25% తగ్గుతుంది ✓
- B. ఎటువంటి మార్పు ఉండదు
- C. 0.25% పెరుగుతుంది
- D. 5% పెరుగుతుంది

Q16 Arithmetic

ఒక ఏడు అంకెల సంఖ్య 77 ద్వారా విభజించబడుతుంది. ఈ సంఖ్యకు 91 జోడించబడితే, ఫలిత సంఖ్య ఎల్లప్పుడూ క్రింది వాటిలో దేని ద్వారా విభజించబడుతుంది?

- A. 13
- B. 7 ✓
- C. 91
- D. 77

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q17 Arithmetic

ఒక బైక్ సెకనులో 46 మీటర్లు వెళ్ళినచో, దాని వేగాన్ని km/hrలో కనుగొనండి.

- A. 165.6 ✓
- B. 176.4
- C. 173.2
- D. 160.1

Q18 Arithmetic

మాయాంక్ బాగుచేసిన ఒక ల్యాప్‌టాప్‌ను ₹22,500 కి కొనుగోలు చేసి, దాని మరమ్మతులకు ₹1,000 ఖర్చు చేస్తాడు. ఒకవేళ అతను దాన్ని తన స్నేహితుడు మిథున్‌కు ₹30,000 కి విక్రయిస్తే, అతని లాభ శాతం (రెండు దశాంశ స్థానాలకు సరిచేయండి) ఇలా ఉంటుంది:

- A. 27.66% ✓
- B. 25%
- C. 27%
- D. 26.85%

Q19 Arithmetic

ఒక వ్యక్తి 28 గంటల్లో ప్రయాణాన్ని పూర్తి చేయగలడు. అతను ప్రయాణంలో మొదటి మూడింట ఒక వంతు దూరాన్ని 81 km/h మరియు మిగిలిన దూరాన్ని 27 km/h తో ప్రయాణించాడు. అతని ప్రయాణం మొత్తం దూరం ఎంత(km లలో)?

- A. 979
- B. 972 ✓
- C. 982
- D. 981

Q20 Arithmetic

ఒక షాపింగ్ కాంప్లెక్స్ ప్రస్తుత ధర ₹124645. ఒక సంవత్సరం తర్వాత, దాని ధర ₹141449కి పెరిగింది. షాపింగ్ కాంప్లెక్స్ ధరలో పెరుగుదల శాతం (సమీప పూర్ణాంకానికి సవరించండి):

- A. 9
- B. 18
- C. 12
- D. 13 ✓

Q21 Arithmetic

ఒక క్యూబాయిడ్(దీర్ఘఘనం) యొక్క పొడవు 44 cm, వెడల్పు 5 cm మరియు దీర్ఘఘనం యొక్క ఘనపరిమాణం 1980 cm^3 అయితే, దీర్ఘఘనం యొక్క ఎత్తు (cm లో) కనుగొనండి.

- A. 14
- B. 2
- C. 9 ✓
- D. 4

Q22 Arithmetic

ఒక పైపు ఒక తొట్టిని 3 గంటల్లో నింపగలదు. క్రింది భాగంలో లీకేజీ కారణంగా అది 5 గంటల్లో నిండుతుంది. తొట్టి నిండుగా ఉన్నపుడు, లీక్ ద్వారా అది ఎంత సమయంలో ఖాళీ అవుతుంది?

- A. 8.5 గంటలు
- B. 7.5 గంటలు ✓
- C. 10 గంటలు
- D. 6 గంటలు

Q23 Arithmetic

ముగ్గురు భాగస్వాములు 6 : 2 : 9 నిష్పత్తిలో వ్యాపారంలో పెట్టుబడి పెట్టారు. వారు వరుసగా 2 నెలలు, 10 నెలలు మరియు 5 నెలలు తమ మూలధనాలను పెట్టుబడి పెట్టినచో, వారి లాభాల నిష్పత్తి ఎంత?

- A. 15:20:45
- B. 11:20:45
- C. 12:20:45 ✓
- D. 13:20:45

Q24 Arithmetic

P ఒక వస్తువును Q కి 25% లాభంతో అమ్ముతాడు. Q అదే వస్తువును R కి 56% నష్టంతో అమ్ముతాడు. వస్తువు కోసం R ₹ 2783 చెల్లించినట్లయితే, P చే ఆ వస్తువు ఏ ధరకు (₹లో) కొనుగోలు చేయబడింది?

- A. 5060 ✓
- B. 5057
- C. 5058
- D. 5059

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q25 Arithmetic

వడ్డీ సాలీనా మరియు అర్ధ సాలీనా లెక్కించే పద్ధతిలో, ₹10,000 పై 1.5 సంవత్సరాలకి, సంవత్సరానికి 8% చొప్పున చక్రవడ్డీగా చెల్లించే వడ్డీల మధ్య భేదం ఎంత?

A. ₹6.64

B. ₹16.64 ✓

C. ₹61.64

D. ₹10.06

Q26 Arithmetic

ఒక పైపు ఒక ట్యాంకును 6 గంటల్లో నింపగలదు. మరో పైపు నిండియున్న ట్యాంకును 12 గంటల్లో ఖాళీ చేయగలదు. రెండు పైపులనూ ఒకేసారి తెరిస్తే, ట్యాంకు మూడింట రెండు వంతులు నిండడానికి పట్టే సమయం (గంటల్లో):

A. 32

B. 24

C. 8 ✓

D. 16

Q27 Arithmetic

15% మరియు 7% అను వరుస డిస్కౌంటులు కింది ఏ ఒకే డిస్కౌంటుకు సమానం:

A. 23.05%

B. 11%

C. 20.95% ✓

D. 22%

Q28 Arithmetic

ఒక వ్యక్తి నిలకడ నీటిలో 9.5 km/hr వేగంతో ప్రయాణించగలడు. నదిలో ఒకే దూరం, దిగువ ప్రవాహానికి వెళ్లడానికంటే ఎగువ ప్రవాహానికి వెళ్లడానికి తనకి రెండురెట్లు ఎక్కువ సమయం పడుతుందని అతను కనుగొన్నాడు. ప్రవాహ వేగాన్ని (km/hrలో) కనుగొనండి.

A. $2\frac{1}{6}$

B. $3\frac{1}{6}$ ✓

C. $4\frac{1}{3}$

D. $5\frac{1}{3}$

Q29 Arithmetic

$\frac{36}{25}, \frac{42}{125}, \frac{54}{55}$

A. $151\frac{2}{5}$

B. $151\frac{4}{5}$

C. $151\frac{1}{5}$ ✓

D. $151\frac{3}{5}$

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q30 Arithmetic

$$\left[\left(\frac{3}{9}\right)^{-9} \times \left(\frac{9}{3}\right)^{-6} \times \left(\frac{1}{8}\right)^{-3}\right]^{-5}$$

A. $\left(\frac{5}{72}\right)^{14}$

B. $\left(\frac{3}{82}\right)^{15}$

C. $\left(\frac{3}{72}\right)^{15}$ ✓

D. $\left(\frac{72}{3}\right)^{17}$

Q31 Arithmetic

$n = 75$ అయినచో, $\left(1 - \frac{1}{n}\right) + \left(1 - \frac{2}{n}\right) + \left(1 - \frac{3}{n}\right) + \ldots\ldots\ldots\ldots +$ (50 పదాలు) విలువను కనుగొనండి.

A. 43

B. 33 ✓

C. 23

D. 13

Q32 Arithmetic

24 cm వ్యాసం మరియు 168 cm పొడవు గల ఒక లోహపు స్థూపాన్ని కరిగించి 9 cm × 11 cm × 1 cm కొలతలు గల ఒక దీర్ఘఘనపు(క్యూబాయిడ్) లోహపు వస్తువును ఏర్పరిచినచో, ఈ విధంగా పొందే దీర్ఘఘనపు లోహపు వస్తువుల సంఖ్య:

($\pi = \frac{22}{7}$ గా ఉపయోగించండి)

A. 768 ✓

B. 867

C. 657

D. 678

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q33 Arithmetic

$$\left(\frac{1}{2} \times \frac{8}{3}\right) - \left(\frac{1}{4} \times \frac{12}{9}\right)$$

A. 1 ✓

B. 3

C. $\frac{5}{3}$

D. $\frac{2}{3}$

Q34 Arithmetic

$$3 \times \left(2 \times (1^2)\right) \div 12 + 60 - 23$$

A. $\frac{449}{12}$

B. $\frac{450}{12}$ ✓

C. $\frac{440}{12}$

D. $\frac{455}{12}$

Q35 Arithmetic

దీని యొక్క విలువ

$$\sqrt{121} + \sqrt{0.0324} - \sqrt{9} =$$

A. 2.99

B. 6.53

C. 11.08

D. 8.18 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q36 General Intelligence and Reasoning

క్రింది సంఖ్యా మరియు సంకేత శ్రేణిని పరిశీలించి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. లెక్కింపు ఎడమ నుండి కుడివైపుకి మాత్రమే చేయాలి.

(ఎడమ) # $ 7 3 5 4 @ % & 6 8 Ω 9 1 * £ + 2 (కుడి)

ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక సంకేతం మరియు తక్షణమే తరువాత మరొక ఒక సంఖ్య ఉండేటువంటి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?

A. 3 ✓
B. 2
C. 5
D. 4

Q37 General Intelligence and Reasoning

D, E, F, H, I, J మరియు K అనే ఏడు పెట్టెలు ఒకదానిపై ఒకటి ఉంచబడతాయి కానీ అవి అదే క్రమంలో ఉండాలని లేదు. J పైన K మాత్రమే ఉంచబడుతుంది. J మరియు Fల మధ్య రెండు పెట్టెలు మాత్రమే ఉంచబడతాయి. D క్రింద E మాత్రమే ఉంచబడుతుంది. Fకి తక్షణ పైన I ఉంచబడదు. H మరియు Eల మధ్య ఎన్ని పెట్టెలు ఉంచబడ్డాయి?

A. నాలుగు
B. ఒకటి
C. రెండు ✓
D. మూడు

Q38 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇచ్చిన సమాచారం సత్యమని భావిస్తూ, మనకు సాధారణంగా తెలిసిన వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నట్టు అనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ప్రకటనలను ఏది/ఏవి తార్కికంగా అనుసరిస్తుందో/స్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు:
కొన్ని రెక్కలు వేళ్లు.
అన్ని మచ్చలు కీలు.
వేళ్లు ఏవీ మచ్చలు కావు.

తీర్మానాలు:
(I) కొన్ని కీలు వేళ్లు కావు.
(II) కొన్ని రెక్కలు మచ్చలు కావు.

A. తీర్మానాలు (I) మరియు (II) రెండు అనుసరిస్తాయి. ✓
B. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది.
C. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది.
D. తీర్మానం (I) లేదా (II) ఏదీ అనుసరించదు.

Q39 General Intelligence and Reasoning

P, Q, R, S, T, U మరియు V లు కేంద్రాభిముఖంగా ఒక గుండ్రటి బల్ల చుట్టూ కూర్చుంటారు. U కి కుడి వైపు నుంచి లెక్కించినప్పుడు U మరియు S ల మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చుంటారు. ఒక వ్యక్తి మాత్రమే S మరియు V ల మధ్య కూర్చుంటాడు. ఒక వ్యక్తి మాత్రమే U మరియు P ల మధ్య కూర్చుంటాడు. ఇద్దరు వ్యక్తులు మాత్రమే Q మరియు V మధ్య కూర్చుంటారు. ఒక వ్యక్తి మాత్రమే T మరియు P మధ్య కూర్చుంటాడు . S కి కుడివైపు నుండి లెక్కించినప్పుడు V మరియు S ల మధ్య ఎంతమంది కూర్చుంటారు?

A. 2
B. 3
C. 4
D. 1 ✓

Q40 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇచ్చిన సమాచారం సత్యమని భావిస్తూ, మనకు సాధారణంగా తెలిసిన వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నట్టు అనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ప్రకటనలను ఏది/ఏవి తార్కికంగా అనుసరిస్తుందో/స్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు:
అన్ని ద్రాక్షలు హ్యాండిల్స్.
అన్ని ద్రాక్షలు పైపులు.
కొన్ని పైపులు జాడిలు.

తీర్మానాలు:
(I) : కొన్ని జాడీలు ద్రాక్షలు.
(II) : కొన్ని పైపులు హ్యాండిల్స్.

A. తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది. ✓
B. తీర్మానం (I) కానీ లేదా (II) కానీ ఏదీ అనుసరించదు.
C. తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది.
D. రెండు తీర్మానాలు (I) మరియు (II) అనుసరిస్తాయి.

Q41 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, ఒక నిర్దిష్ట మార్గంలో GBMK అనేది RKXT కి, అదే విధంగా, YLEU అనేది JUPD కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి ఇచ్చిన ఐచ్చికాలలో FMLV అనేది దేనికి సంబంధించినది?

A. QVEW
B. QWEV
C. QWVE
D. QVWE ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q42 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'shoes are big' అనేది 'tk jb zc' అని కోడ్ చేయబడింది మరియు 'are you going' ని 'zc mb tk' అని కోడ్ చేయబడింది. ఇచ్చిన భాషలో 'are' ఎలా కోడ్ చేయబడింది?

A. jb
B. zc
C. tk ✓
D. mb

Q43 General Intelligence and Reasoning

ఇవ్వబడిన శ్రేణిలోని ప్రశ్నార్థకం(?) స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

80 83 89 98 110 ?

A. 123
B. 125 ✓
C. 121
D. 127

Q44 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'TRUE'ని '6713'గా మరియు 'URGE'ని '3746'గా కోడ్ చేశారు. ఇచ్చిన కోడ్ భాషలో 'G' యొక్క కోడ్ ఏమిటి?

A. 7
B. 4 ✓
C. 3
D. 6

Q45 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,
'A : B' అంటే 'A అనే వ్యక్తి B కి భార్య',
'A × B' అంటే 'A అనే వ్యక్తి B కి సోదరుడు',
'A < B' అంటే 'A అనే వ్యక్తి B కి తండ్రి' మరియు
'A + B' అంటే 'A అనే వ్యక్తి B కి తల్లి' అని అర్థం.

'D + E : F < G × H' అయితే D అనే వ్యక్తి H కి ఏమవుతారు?

A. తల్లికి సోదరుడు
B. తల్లికి కుమార్తె
C. తల్లికి తల్లి ✓
D. తల్లికి కుమారుడు

Q46 General Intelligence and Reasoning

క్రింది వాటిలో, శ్రేణిని తార్కికంగా పూర్తిచేసి ప్రశ్నార్థకం (?) ని భర్తీ చేయు అక్షర-సంఖ్యా సమూహం ఏది?

ORV 53 XAE 46 GJN 39 PSW 32 ?

A. ZCE 24
B. YCE 25
C. ZBF 24
D. YBF 25 ✓

Q47 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'all men are God' అనేది 'in it pi ri' గా మరియు 'God lives everywhere' అనేది 'ti it fi' గా కోడ్ చేయబడినచో, ఇవ్వబడిన భాషలో 'God' ఎలా కోడ్ చేయబడుతుంది?

A. ti
B. it ✓
C. fi
D. in

Q48 General Intelligence and Reasoning

ఆరుగురు విద్యార్థులు P, Q, R, S, T, మరియు U లు కేంద్రాభిముఖంగా ఒక గుండ్రటి బల్ల చుట్టూ కూర్చున్నారు. T అనే వ్యక్తి Q కి తక్షణమే కుడి వైపున కూర్చుంటాడు మరియు U కి తక్షణమే ఎడమ వైపున కూర్చుంటాడు. U మరియు R మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చుంటాడు. P అనే వ్యక్తి Q కి తక్షణమే ఎడమ వైపున కూర్చుంటాడు. S కి తక్షణమే కుడి వైపున ఎవరు కూర్చుంటారు?

A. U
B. T
C. R ✓
D. Q

Q49 General Intelligence and Reasoning

+ అంటే −, − అంటే ×, × అంటే ÷ మరియు ÷ అంటే + అయితే, అప్పుడు కింది సమీకరణంలో ప్రశ్నార్థకం(?) స్థానంలో ఏమి వస్తుంది?
108 ÷ 108 × 36 − 15 + 69 = ?

A. 81
B. 83
C. 82
D. 84 ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q50 General Intelligence and Reasoning

ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో మొత్తం 41 మంది నిలబడి ఉన్నారు. నమిత ఎడమవైపు నుంచి 13వ స్థానంలో ఉండగా, శివాంగి కుడివైపు నుంచి 19వ స్థానంలో ఉంది. నమిత, శివాంగి మధ్య ఎంత మంది ఉన్నారు?

A. 8

B. 7

C. 9 ✓

D. 10

Q51 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షర క్రమానుసారం, ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి రావాలి?

TVN QSK NPH KME ?

A. HJC

B. HIB

C. HJB ✓

D. HIC

Q52 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

934 930 925 919 912 ?

A. 906

B. 905

C. 904 ✓

D. 903

Q53 General Intelligence and Reasoning

ఆరుగురు వ్యక్తులు P, Q, R, S, T, మరియు U లు ఒక వృత్తాకార టేబుల్ చుట్టూ కేంద్రాభిముఖంగా కూర్చున్నారు. T అనే వ్యక్తి U మరియు S ఇద్దరికీ తక్షణ పొరుగువాడు. P అనే వ్యక్తి R కి కుడి వైపున రెండవ స్థానంలో కూర్చున్నాడు. R కి తక్షణమే ఎడమ వైపున S కూర్చున్నాడు. P కి కుడి వైపున రెండవ స్థానంలో ఎవరు కూర్చున్నారు?

A. S

B. T ✓

C. U

D. R

Q54 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర సమూహాలలో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకేలా ఉంటూ, ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందని అక్షర సమూహం ఏది? (గమనిక: భిన్నంగా ఉండే పదం అక్షర సమూహంలో హల్లులు / అచ్చుల సంఖ్య లేదా వాటి స్థానాలపై ఆధారపడి ఉండదు.)

A. PSV

B. DGJ

C. SVY

D. ACE ✓

Q55 General Intelligence and Reasoning

+ అంటే −, − అంటే ×, × అంటే ÷ మరియు ÷ అంటే + అయితే, అప్పుడు క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?
63 × 7 + 9 ÷ 55 − 12 = ?

A. 660 ✓

B. 680

C. 670

D. 650

Q56 General Intelligence and Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,
A + B అంటే 'A అనేవ్యక్తి B యొక్క సోదరి',
A − B అంటే 'A అనేవ్యక్తి B యొక్క సోదరుడు',
A × B అంటే 'A అనేవ్యక్తి B యొక్క భార్య',
మరియు A ÷ B అంటే 'A అనేవ్యక్తి B యొక్క తండ్రి'.

'P − Q ÷ R + S × T' అయితే Tకి P ఏమవుతారు?

A. భార్య తండ్రి యొక్క సోదరుడు ✓

B. భార్య తల్లి యొక్క సోదరుడు

C. భార్య తండ్రి యొక్క తండ్రి

D. భార్య తల్లి యొక్క తండ్రి

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q57 General Intelligence and Reasoning

క్రింది సంఖ్యా జతలలో, మొదటి సంఖ్యకు కొన్ని గణిత పరిక్రియలను వర్తింపజేయడం ద్వారా రెండవ సంఖ్య ఏర్పడుతుంది. క్రింది సంఖ్యా సమితుల మాదిరిగానే ఉండే సంఖ్యా సమితిని ఐచ్చికాల నుంచి ఎంచుకోండి.

(గమనిక: సంఖ్యలను వాటి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై గణిత పరిక్రియలు చేయాలి. ఉదా. 13 – 13 కి కలపడం/ నుంచి తీసివేయడం/తో గుణించడం వంటి పరిక్రియలను 13 పై చేయవచ్చు కానీ13ని 1 మరియు 3గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై గణిత పరిక్రియలు చేయడం అనుమతించబడదు.)

9 - 11
3 - 5

- **A.** 53 - 55 ✓
- **B.** 72 - 74
- **C.** 98 - 101
- **D.** 123 - 126

Q58 General Intelligence and Reasoning

ఇచ్చిన ప్రకటనలు మరియు తీర్మానాలను జాగ్రత్తగా చదవండి. ప్రకటనలలో ఇచ్చిన సమాచారం వాస్తవమని భావించి, సాధారణంగా మనకు తెలిసిన వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నట్టు అనిపించినప్పటికీ, ఇచ్చిన తీర్మానాలలో ఏది/ఏవి ప్రకటనలను తార్కికంగా అనుసరిస్తుందో/స్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు:
అన్ని బాదంపప్పులు నిమ్మకాయలు.
అన్ని కుందేళ్ళు నిమ్మకాయలు.
అన్ని మింట్స్ నిమ్మకాయలు.
తీర్మానాలు:
(I): కొన్ని మింట్స్ బాదంపప్పులు.
(II): కొన్ని కుందేళ్ళు మింట్స్.

- **A.** తీర్మానం (I) మాత్రమే అనుసరిస్తుంది.
- **B.** తీర్మానం (II) మాత్రమే అనుసరిస్తుంది.
- **C.** తీర్మానాలు (I) మరియు (II) రెండూ అనుసరిస్తాయి.
- **D.** తీర్మానం (I) లేదా (II) ఏదీ అనుసరించదు. ✓

Q59 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర సమూహాలలో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకేలా ఉంటూ, ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందని అక్షర సమూహం ఏది? (గమనిక: భిన్నంగా ఉండే పదం అక్షర సమూహంలో హల్లులు / అచ్చుల సంఖ్య లేదా వాటి స్థానాలపై ఆధారపడి ఉండదు.)

- **A.** MY - WH
- **B.** NS - XE ✓
- **C.** RD - BM
- **D.** BN - LW

Q60 General Intelligence and Reasoning

ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది రావాలి?

27 29 35 45 59 ?

- **A.** 90
- **B.** 80
- **C.** 84
- **D.** 77 ✓

Q61 General Intelligence and Reasoning

ఒకవేళ '+' మరియు '−' పరస్పరం మార్చబడి, '×' మరియు '÷' పరస్పరం మార్చబడితే, దిగువ సమీకరణంలో ప్రశ్న గుర్తు (?) స్థానంలో ఏమి వస్తుంది?

25 ÷ 3 + 10 × 5 − 6 = ?

- **A.** 75
- **B.** 50
- **C.** 80
- **D.** 79 ✓

Q62 General Intelligence and Reasoning

క్రింద ఇచ్చిన రెండు త్రికాలు అనుసరించు అదే క్రమాన్ని అనుసరించు త్రికాన్ని ఎంచుకోండి. రెండు త్రికాలూ ఒకే క్రమాన్ని అనుసరిస్తాయి .

JL - MO - PR
EG - HJ - KM

- **A.** DE - FH - LM
- **B.** TU - XY - AB
- **C.** SU - VX - YA ✓
- **D.** EG - HI - LO

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

Q63 General Intelligence and Reasoning

ఈ ప్రశ్న క్రింద ఇచ్చిన ఐదు మూడంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.

(ఎడమ) 421 137 675 862 517 (కుడి)

(ఉదాహరణ: 697 – మొదటిఅంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
(గమనిక: పరిక్రియలన్నీ ఎడమ నుంచి కుడి వైపుకు చేయాలి)

సంఖ్యలన్నింటినీ ఆరోహణ క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని సంఖ్యల స్థానం(లు) మారకుండా ఉంటాయి?

A. 2
B. 1
C. 0 ✓
D. 3

Q64 General Intelligence and Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం(?) స్థానంలో ఏమి వస్తుంది?

LTO NQL PNI RKF ?

A. TIB
B. THC ✓
C. THB
D. TIC

Q65 General Intelligence and Reasoning

మయాంక్ పాయింట్ A నుండి ప్రారంభించి దక్షిణం వైపు 7 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను కుడి మలుపు తీసుకుని, 4 km డ్రైవ్ చేసి, కుడి మలుపు తీసుకుని 11 km డ్రైవ్ చేసి, కుడివైపు మలుపు తీసుకుని 8 km డ్రైవ్ చేశాక చివరి కుడి మలుపు తీసుకుని, 4 km డ్రైవ్ చేసి పాయింట్ P వద్ద ఆగుతాడు. మరలా పాయింట్ A చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో డ్రైవ్ చేయాలి?
(పేర్కొనని పక్షంలో మలుపులన్నీ 90 డిగ్రీల మలుపులు మాత్రమే)

A. తూర్పునకు 3 km
B. పశ్చిమానికి 3 km
C. పశ్చిమానికి 4 km ✓
D. తూర్పునకు 4 km

Q66 General Intelligence and Reasoning

అశోక్ పాయింట్ M నుండి బయలుదేరి తూర్పు వైపు 9 km డ్రైవ్ చేస్తాడు. తర్వాత కుడివైపు తిరిగి 11 km డ్రైవ్ చేసి మళ్లీ కుడివైపు తిరిగి 3 km డ్రైవ్ చేస్తాడు. తరువాత మళ్లీ కుడివైపు తిరిగి 7 km డ్రైవ్ చేస్తాడు. చివరగా, అతను ఎడమవైపుకు తిరిగి 6 km డ్రైవ్ చేసి N పాయింట్ వద్ద ఆగాడు. మళ్లీ పాయింట్ M చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతితక్కువ దూరం) మరియు ఏ దిశలో డ్రైవ్ చేయాలి?

A. ఉత్తరం వైపు 4 km ✓
B. ఉత్తరం వైపు 7 km
C. దక్షిణం వైపు 4 km
D. ఉత్తరం వైపు 5 km

Q67 General Intelligence and Reasoning

క్రింద ఇచ్చిన రెండు త్రయాలు అనుసరించు అదే నమూనాను అనుసరించే త్రయాన్ని ఎంచుకోండి. రెండు త్రయాలు ఒకే నమూనాను అనుసరిస్తాయి.

LT-OW-QS
NV-QY-SU

A. JR-MU-OR
B. JR-MU-OQ ✓
C. IR-MV-OR
D. IR-MU-OR

Q68 General Intelligence and Reasoning

క్రింది సంఖ్యా శ్రేణిని పరిశీలించి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.
(సంఖ్యలన్నీ ఒకే అంకె గల సంఖ్యలు మాత్రమే. లెక్కింపు ఎడమ నుండి కుడికి మాత్రమే చేయాలి.)


(ఎడమ) 7 3 5 1 6 2 8 9 2 5 6 6 1 8 3 5 8 4 6 5 7 6 3 (కుడి)


ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక సరి అంకె మరియు తక్షణమే తరువాత ఒక బేసి అంకె ఉండేటువంటి బేసి అంకెలు ఎన్ని ఉన్నాయి?


A. ఏదీ లేదు
B. మూడు
C. రెండు ✓
D. ఒకటి


Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play
generated by rank.qmaths.in


Q69 General Intelligence and Reasoning




A. 

B. 

C. 

D. 

Q70 General Intelligence and Reasoning



A. 

B. 

C. 

D. 

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

Q71 General Awareness

2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అత్యధిక లింగ నిష్పత్తిని కలిగి ఉన్న రాష్ట్రం ఏది?

- A. కేరళ ✓
- B. తమిళనాడు
- C. రాజస్థాన్
- D. హరియాణా

Q72 General Awareness

భారతదేశంలో 'హరిత విప్లవం పితామహుడు' అని ఎవరిని పిలుస్తారు?

- A. MS స్వామినాథన్ ✓
- B. వర్గీస్ కురియన్
- C. నార్మన్ బోర్లాగ్
- D. జవహర్ లాల్ నెహ్రూ

Q73 General Awareness

క్రింది భవనాలు/నిర్మాణాలలో ప్రధానంగా బౌద్ధ పూజారుల నివాస ప్రయోజనాల కోసం ఏది ఉపయోగించబడింది?

- A. స్తూపాలు
- B. విహారాలు ✓
- C. చైత్యాలు
